www.vishvambhara.com
తెలుగు దినపత్రిక
# ప్రజా విశ్వంభర
అక్షరం సాక్షిగా...
గురువారం 7 - 8 - 2025 | సంపుటి : 1 | సంచిక : 32 | పేజీలు : 12 | వెల : 5/- | తెలంగాణ/ఆంధ్రప్రదేశ్






బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు

## సాధించి తీరుతాం

చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి అప్పగించింది కేంద్ర ప్రభుత్వం చట్టానికి ఆమోదం తెలపాల్సిందే ఇండియాలోని అన్ని పార్టీలు ఈ బిల్లుకు మద్దతు ప్రకటిస్తున్నాయి

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

2లో...

# అయ్యో పాపం సినీ కార్మికులు

## పూట గడవని దైన్యంలో కళాకారులు, కార్మికులు




**శ్రమ మాత్రం వారిది..**
**సోకు మాత్రం నిర్మాతలది!**

- సినిమా నిర్మాణంలో వారిలోని అరుదైన సృజన, శ్రమను వెచ్చిస్తారు
- కానీ వారికి దినసరి వేతనం మాత్రమే దక్కుతుంది
- ప్రయత్నం చేయవలసిన కార్మిక శాఖకు వీరి గోడు అసలే పట్టదు
- కడుపు మండి రోడ్డు ఎక్కితే తప్ప ప్రపంచానికి తెలియడం లేదు...

2లో...



2లో...

చైనా పర్యటనకు ప్రధాని..

## షెడ్యూల్ ఖరారు..

'గల్వాన్' ఘటన తర్వాత తొలిసారి షాంఘై సహకార సదస్సు లో పాల్గొననున్న మోడీ పుతిన్, జిన్‌పింగ్‌తో ప్రత్యేకంగా భేటీ అయ్యే అవకాశం...

# తెలంగాణ బియ్యంపై ఫిలిప్పీన్స్ మంత్రి ప్రశంసలు

**మంచి నాణ్యతతో ఉన్నాయని చెప్పారు**
**ఆ దేశానికి పెద్దఎత్తున బియ్యం ఎగుమితి చేసేందుకు ప్రయత్నిస్తున్నాం**
**తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**



**విశ్వంభర, తెలంగాణ బ్యూరో:** ఫిలిప్పీన్స్ వ్యవసాయ శాఖ మంత్రి ఫ్రాన్సిస్కో లారెన్ జూనియర్‌తో తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ బియ్యం నాణ్యతపై మంత్రులు చర్చించారు. ఫిలిప్పీన్స్‌కు బియ్యం, వరి ఎగుమతుల పరిధిని విస్తరించడంపై చర్చించారు. రాబోయే సంవత్సరంలో తమ దేశానికి బియ్యం, వరి దాదాపు 2 ఎంఎంటీ ఉండవచ్చని ఫ్రాన్సిస్కో అన్నారు. అనంతరం మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ... ఫిలిప్పీన్స్ కు పెద్దఎత్తున బియ్యం ఎగుమితి చేసేందుకు ప్రయత్నిస్తున్నట్టు తెలిపారు. ఈ మేరకు ఫిలిప్పీన్స్ వ్యవసాయ శాఖ మంత్రిని తెలంగాణకు ఆహ్వానించినట్టు వెల్లడించారు. తెలంగాణ బియ్యం మంచి నాణ్యతతో ఉన్నాయని ఆయన చెప్పారన్నారు. తెలంగాణ బియ్యం నాణ్యతను గుర్తించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

# తెలంగాణ మోడలే దేశానికి రోల్ మోడల్



- 42 శాతం రిజర్వేషన్లతో దేశ రాజకీయాల్లో సునామీ సృష్టించబోంది
- ఈ సునామీలో ఎన్డీయే బంగాళాఖాతంలో కలిసిపోతుంది
- ఓబీసీలకు కులగణనకు రాహుల్ కంకణబద్ధుడై ఉన్నాడు
- ఆయన మాట శిలాశాసనం
- ఆమాటను ముందుకు తీసుకువెళ్లాల్సిన బాధ్యత నాది, మా మంత్రి మండలిది
- ఈశిలాశాసనానికి ఎదురొస్తే మరణశాసనమే..
- మేము పంపిన రెండు బిల్లులు తక్షణమే ఆమోదించాలి
- ఇక మళ్లీ మేము ఢిల్లీ వచ్చేది ఉండదు.. మీరే మా గల్లీకి వస్తారు
- ఢిల్లీ ధర్నాలో బీజేపీ, బీఆర్ఎస్ పై రేవంత్ రెడ్డి నిప్పులు..

2లో...

సృష్టి ఫెర్టిలిటీ కేసులో కీలక పరిణామం...

# 9 మంది ఏజెంట్ల అరెస్ట్

## రూ.కోట్లు గడించిన డా.నమ్రత - హైదరాబాద్, విశాఖలో కమర్షియల్ ప్లాట్లు!

విశ్వంభర, హైదరాబాద్: సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. వివిధ రాష్ట్రాలకు చెందిన 9 మంది ఏజెంట్లను గోపాలపురం పోలీసులు అరెస్టు చేశారు. వీరిలో ఆరుగురు మహిళలు ఉన్నారు. దీంతో ఈ కేసులో అరెస్టుల సంఖ్య మొత్తం 26కి చేరింది. నిందితులను న్యాయమూర్తి ఎదుట పోలీసులు హాజరుపరచనున్నారు. మరోవైపు ఈ కేసులో నిందితురాలిగా ఉన్న డాక్టర్ విద్యుల్లతకు బెయిల్ మంజూరైంది. ఏ-16గా ఉన్న ఆమెకు సికింద్రాబాద్ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. విద్యుల్లత ప్రస్తుతం చంచల్‌గూడ జైలులో ఉన్నారు.

ఈ కేసులో ప్రధాన నిందితురాలిగా ఉన్న సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ నిర్వాహకురాలు డాక్టర్ మమత సహా మరికొందరిని ఇప్పటికే పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే.

**రూ.కోట్లు గడించిన డా.నమ్రత..**

సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ నిర్వాహకురాలు డా.నమ్రత అక్రమాలు మరికొన్ని వెలుగులోకి వచ్చాయి. ఐవీఎఫ్ కోసం తన వద్దకు వచ్చేవారిని సరోగసీ వైపు మళ్లించి ఆమె రూ.కోట్లు గడించారు.

2లో...

# జంతర్‌మంతర్‌లో చేపట్టిన దీక్ష నాటకమే..



- బీసీలపై కాంగ్రెస్ పార్టీకి ఏ మాత్రం చిత్తశుద్ధి లేదు
- రిజర్వేషన్లపై అసలు రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ అవసరమే లేదు
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు

2లో...

# పెండింగ్ యూరియాను వెంటనే సరఫరా చేయాలి

- రాష్ట్రంలో 1.09 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు
- సరఫరాలో ఆలస్యం తలెత్తితే రైతులు ఇబ్బందులు పడే అవకాశం

**- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



విశ్వంభర, తెలంగాణ బ్యూరో : రాష్ట్రానికి కేటాయింపుల ప్రకారం రావాల్సిన యూరియాను వెంటనే సరఫరా చేయాలని పార్లమెంట్ లో కేంద్ర మంత్రులను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కోరారు. బుధవారం బీసీలకు 43 శాతం రిజర్వేషన్లు కల్పించేలా ఢిల్లీలోని జంతర్ మంతర్‌లో ధర్నాకు హాజరైన అనంతరంకేంద్రమంత్రులు నడ్డా, నిర్మలా సీతారామన్ కలిశారు. ఆ సందర్భంగా ఏప్రిల్ నుండి ఇప్పటి వరకు యూరియా సరఫరాలో ఏర్పడిన లోటును కూడా ఆగస్టునెల కేటాయింపులతో పాటే సరఫరా చేసేలా తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం రాష్ట్రంలో కేవలం 1.09 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, సరఫరాలో ఆలస్యం తలెత్తితే రైతులు ఇబ్బందులు పడే అవకాశం ఉందని వారికి వివరించారు. కేంద్ర ప్రభుత్వం ఆగస్టు నెలకు రాష్ట్రానికి 1.70 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కేటాయించిందని తక్షణమే సరఫరా చేయాలన్నారు. ఏప్రిల్ నుండి జులై వరకు రాష్ట్రానికి రావాల్సిన యూరియాలో 2.10 లక్షల మెట్రిక్ టన్నులు కొరత ఏర్పడిందని, ఈ యూరియాను కూడా ఆగస్టు నెల కేటాయింపులతో పాటే వెంటనే సరఫరా చేయాలన్నారు. అదేవిధంగా కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ను కలిసి, క్రూడ్ పామాయిల్‌పై దిగుమతి సుంకాన్ని మార్చి 2018 లో ఉన్నట్టుగా 44 శాతానికి పెంచాలని కోరారు. క్రూడ్ పామాయిల్ పై దిగుమతి సుంకాన్ని 27.5 శాతం నుండి 16.5శాతం తగ్గించడంతో ఆయిల్ పామ్ గెలల ధర తగ్గడంతో పాటు,ఇది ఆయిల్ పామ్ సాగు ప్రోత్సహకానికి అడ్డంకిగా మారనుందని తెలిపారు.

గతంలో దిగుమతి సుంకాన్ని 27.5 శాతం నుండి 44 శాతానికి పెంచాలంటూ రాష్ట్ర ప్రభుత్వం తరపున కోరినట్లు గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రాయోజిత పథకమైన ఎన్ఎంఈఓ ఓపీ పథకంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ఆయిల్ ప్లాంటేషన్ ప్రథమ స్థానంలో ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వ దిగుమతి సుంకం తగ్గింపు నిర్ణయంతో రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగు విస్తరణకోసం చేస్తున్న కార్యక్రమాలకు ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉందని వివరించారు.



2లో...

## తెలంగాణ బీసీలను బీజేపీ మోసం చేస్తోంది

వారి నోటి కాడ ముద్దను గుంజుకునే ప్రయత్నం

తెలంగాణ ప్రభుత్వం 42% రిజర్వేషన్లలో ముస్లింలు ఉన్నారో లేదో క్లారిటీగా చెప్పలేదు

తెలంగాణలో జాగృతి అధ్యక్షురాలు,ఎమ్మెల్సీ కవిత

జగన్ ప్రభుత్వ నిర్వాకంతో భయపడిన

## సింగపూర్ ప్రభుత్వం



2లో...

పెట్టుబడుల సదస్సుకు వచ్చేందుకు ఆ ప్రభుత్వం తెలిగ్గా అంగీకరించలేదు వైసీపీ హయాంలో సింగపూర్ వెళ్లి మరీ అక్కడి మంత్రులను బెదిరించారు ఈనెల 15న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభిస్తున్నం

ఏపీ సీఎం చంద్రబాబు

# అయ్యో పాపం సినీ కార్మికులు...

మొదటిపేజీ తరువాయి...

గండె గోవర్ధన్ (స్పెషల్ కరస్పాండెంట్, ప్రజా విశ్వంభర)

అచ్చంగా ఇదే తెలుగు సినిమా స్థితి.దీన్ని స్థితి అనడం కంటే దుస్థితి అని పేర్కొనడం సబబుగా ఉంటుంది. తెలుగు సినిమా పరిశ్రమలోని ఈ దుస్థితి ఇప్పుడు మరో మారు వెలుగులోకి వచ్చింది. ఒక సినిమాకు అవసరమైన పెట్టుబడి అంతా ఆ సినిమా నిర్మాతనే సమకూర్చుతాడు. అది అయన సొంత సొమ్ము కావచ్చు, అప్పు కూడా కావచ్చును. ఆ సినిమా నుంచి వచ్చే లాభం అంతా నిర్మాత జేబులోకి మాత్రమే వెళుతుంది. దీనిలో ఆ సినిమా హీరో గారికి పారితోషికం రూపంలో ఒక 40 శాతం చెల్లిస్తారు నిర్మాత. ఒక్కో సినిమాకు కథా నాయకుడు రూ. 100 కోట్లు పారితోషికం తీసుకుంటున్న సంగతి అందరికీ తెలుసు. ఇలా సినిమా నుంచి వచ్చిన లాభంలో సింహ భాగం నిర్మాత, హీరోచ హీరోయిన్, దర్శకుడు ఇతర కొన్ని ప్రధాన పాత్రలు జేబుల్లోకి మాత్రమే వెళ్తుంది. ఎందరో కళాకారుల సమిష్టి శ్రమ సృజనతో రూపొందే సినిమా కళాఖండం ఫలితాన్ని కొద్ది మంది మాత్రమే ఇలా భోంచేయడం ఏ మేరకు న్యాయం? కానీ... ఆ సినిమా నిర్మాణంలో తమలోని అరుదైన సృజనను, శ్రమను వెచ్చించిన కార్మికులకు దినసరి వేతనం మాత్రమే దక్కుతుంది. దాన్ని వేతనం అనడం కూడా సబబు కాదు.అది ఒకవిధమైన కూలీ మాత్రమే. అడ్డా మీద కూలిలా అందుకునే అత్తెసరు చాలీ చాలని సొమ్ము మాత్రమే. ఇలా అన్యాయమైన ఈ దినసరి కూలీతో ఆ సినిమా కళాకారుడు ఎలా బతకాలి అనేది ఒక పెద్ద ప్రశ్న....



- పూట గడవని దైన్యంలో కళాకారులు, కార్మికులు
- శ్రమ మాత్రం వారిది.. సోకు మాత్రం నిర్మాతలది!
- సినిమా నిర్మాణంలో వారిలోని అరుదైన సృజన, శ్రమను వెచ్చిస్తారు
- కానీ వారికి దినసరి వేతనం మాత్రమే దక్కుతుంది
- ప్రయత్నం చేయవలసిన కార్మిక శాఖకు వీరి గోడు అసలే పట్టదు
- కడుపు మండి రోడ్డు ఎక్కితే తప్ప ప్రపంచానికి తెలియడం లేదు...

దీనికి జవాబు చెప్పవలసిన సినిమా పరిశ్రమలోని నిర్మాతలు, హీరోలు తమకేమి సంబంధం అనే ధోరణిలో అంటీ ముట్టనట్లు వ్యవహరిస్తూ ఉంటారు. దీనిలో జోక్యం చేసుకొని ఆ కళాకారులకు న్యాయమైన దినసరి వేతనం ఇప్పించే ప్రయత్నం చేయవలసిన కార్మిక శాఖకు వీరి గోడు అసలే పట్టదు. రెండేళ్లకో, మూడేళ్లకో ఒకసారి వేతన సవరణ జరిగి తీరాలి. క్రమం తప్పకుండా వేతన సవరణ జరిగేలా చూడాల్సిన కార్మిక శాఖ ఇప్పటి వరకు ఆ పనిని నిజాయితీగా చేసిన దాఖలా అయితే ఒక్కటీ లేదు. కళాకారులు, కార్మికులు కడుపు మండి రోడ్డు ఎక్కితే తప్ప ప్రపంచానికి తెలియడం లేదు. అప్పుడు కూడా కార్మిక శాఖ నిర్మాతలతో చర్చించి సమస్యను తాత్కాలికంగా సర్దుబాటు చేస్తుందే తప్ప కార్మికులకు అసలైన న్యాయం చేసిన దాఖలా కూడా ఇప్పటి వరకు లేదు. ఇప్పుడు అలా కడుపు మండిన కళాకారులు, కార్మికులు సినిమా షూటింగ్ లను బాయ్ కాట్ నిర్ణయం తీసుకొని మూడు రోజులు గడిచి పోయింది. దీంతో నిర్మాతల ఆగ్రహించి కళాకారులు, కార్మికులను బొంబాయి నుంచి రప్పించి సినిమా షూటింగ్ లు కొనసాగిస్తామని కళాకారులను బెదిరిస్తున్నారు.

ఇప్పుడు కూడా ప్రభుత్వం తరఫున కార్మిక శాఖ కళాకారులకు సర్ది చెప్పే ప్రయత్నం మాత్రమే చేస్తున్నది. వారి కడుపు మంటను మాత్రం అర్థం చేసుకునే ప్రయత్నం చేయడం లేదని రోడ్డు పైకి వచ్చి ఆందోళన చేస్తున్న కళాకారుల తీరు చెబుతున్నది.

కార్మిక శాఖ పెద్దలు నిర్మాతల వద్దకు వెళ్లడం ఆ నిర్మాతలు సినిమా పెద్దగా భావించే చిరంజీవితో ఈ అంశంపై మంతనాలు జరపడం తాజా పరిణామం. ఒక్కో తారకు వంద కోట్ల పారితోషికం తీసుకుంటున్న పరిస్థితుల్లో తెర వెనక పని చేసే సాధారణ కళాకారుడి న్యాయమైనదినసరి వేతనం ఇప్పించే పనిని మాత్రం సినిమాపెద్ద , కార్మిక శాఖ, హీరోలు ప్రయత్నిస్తున్న పరిస్థితి అయితే ఇప్పటి వరకు కనిపించడం లేదు. సినిమాలో పని చేసే మెజారిటీ కార్మికులకు రోజు వారీగా లభించే వేతనం రూ. 2000 లకు మించదు.ఈ పని కూడా వారికి ప్రతినిత్యం లభించదు. నెలలో 15 రోజులకు మించి పని దొరకదు.ఈ పదిహేను రోజుల్లో వారికి లభించిన వేతనంతో మాత్రమే నెల మొత్తం వారు కుటుంబాన్ని నడిపించాలి. నెలల పాటు పని దొరకక ఇబ్బంది పడే కార్మికులు వందల సంఖ్యలో ఉంటారు. దాగి ఉంటుంది. వీరిల జూనియర్ ఆర్టిస్టులు మొదలు, అనేక రంగాలకు చెందిన కళాకారులు తమ ప్రజ్ఞను రంగరించి ఎంతో దీక్షతో పని చేస్తే తప్ప తెరపై ప్రదర్శనకు నోచుకోదు.

ఇలాంటి స్థితినిశ్రమ దోపిడీ అనే పిలవాలి కదా. ప్రీమియర్ షోల పేరిట సినిమా టికెట్ ధర పెంచాలని అడిగిందే తడవుగా రూ.700, 800 లకు పెంచే అనుమతి నిచ్చే సర్కారుకు ఈ చిన్న కళాకారులు, కార్మికుల కడుపు మంట అర్థం కాదా? తెలియదా ?ప్రీమియర్ షో సందర్భం లో ఇద్దరు అమాయకులు మరణించిన ఉదంతం ఇటీవలే హైదరా బాద్‌లో సంభవించింది. ఒక స్మగ్లర్ కథా నేపథ్యంతో తీసిన ఆ సినిమా ఆ ప్రీమియర్ షో సందర్భంగా మరో వీక్షకుడు తీవ్రంగాగాయపడి అపస్మారక స్థితిలోకి వెళ్లి ఇంకా చికిత్స పొందుతున్న దుస్థితి అందరికీ తెలుసు. దాన్ని పట్టించుకొని పరిష్కరించి న్యాయం చేయవలసిన బాధ్యత సర్కారుకు లేదా అనేది ప్రస్తుత సందర్భంలో ఉత్పన్నమౌతున్న పెద్ద ప్రశ్న.అందుకే ఈ స్థితిని శ్రమ కళాకారులు, కార్మికులది, సోకు మాత్రం నిర్మాతలు, హీరోలు, ఇతర కొందరు పెద్దలది అని చెప్పవలసి వస్తున్నది.

## జగన్ ప్రభుత్వ నిర్వాకంతో భయపడిన సింగపూర్ ప్రభుత్వం

విశ్వంభర,అమరావతి: జగన్ ప్రభుత్వ నిర్వాకంతో సింగపూర్ ప్రభుత్వం భయపడిందని సీఎం చంద్రబాబు అన్నారు. సడలిన నమ్మకాన్ని పునరుద్ధరించేందుకు చాలా కష్టపడాల్సి వచ్చిందని చెప్పారు. మంత్రివర్గ సమావేశం ముగిసిన అనంతరం రాజకీయాంశాలపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. పెట్టుబడుల సదస్సుకు వచ్చేందుకు సింగపూర్ ప్రభుత్వం తేలిగ్గా అంగీకరించలేదన్నారు. వైకాపా హయాంలో సింగపూర్ వెళ్లి మరీ అక్కడి మంత్రులను బెదిరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈనెల 15న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభిస్తున్నట్లు సీఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులంతా పాల్గొనాలని ఆయన ఆదేశించారు. ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించక ముందే ఆటో డ్రైవర్లతో మాట్లాడాలని సీఎంకు మంత్రి నాదెండ్ల మనోహర్‌సూచించారు. మంచి సూచన చేశారంటూ నాదెండ్లకు చంద్రబాబు కితాబిచ్చారు. ఆటోడ్రైవర్లతో మాట్లాడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నూతన బార్ పాలసీకి మంత్రివర్గం ఆమోదం తెలిపిన నేపథ్యంలో కల్లు గీత కార్మికులకు కేటాయించిన దుకాణాల్లో బినామీలు వస్తే సహించబోనని సీఎం హెచ్చరించారు.

**మంత్రులు మెరుగ్గా పనిచేశారు.. ఇక దూకుడు పెంచాలి..**

“మంత్రులు ఏడాదిగా సబ్జెక్టు నేర్చుకుంటూ మెరుగ్గా పనిచేశారు. ఇక హనీమూన్ కాలం వదిలి పాలనలో దూకుడు పెంచాలి. తప్పుడు వార్తల ప్రచారం, వైకాపా కుట్రలు, అతి తెలివైన నేరగాళ్ల పట్ల పూర్తి అప్రమత్తంగా ఉండాలి. మహిళలపై అసభ్య వ్యాఖ్యలను గట్టిగా తిప్పికొట్టాలి. అంతర్జాతీయ సంబంధాలకు మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేస్తాం. సింగపూర్ విధానాల స్టడీకి మంత్రులు దశలవారీగా అక్కడికి వెళ్లాలి. ప్రభుత్వం పట్ల ప్రజల్లో పూర్తి సానుకూలత ఉంది. మంత్రుల పనితీరుతో అది మరింత పెరగాలి.

ఎమ్మెల్యేలతో మాట్లాడా.. పొరపాట్లు సరిదిద్దుకుంటామని చెప్పారు. జనసేన, భాజపా నేతలు కూడా లోపాలను సరిదిద్దుకోవాలి. మంత్రులు తమ శాఖలపై ప్రాజెక్టు రిపోర్టులు తయారు చేసుకోవాలి. వచ్చే క్యాబినెట్ భేటీలో ప్రతి మంత్రితో వారి శాఖపై మాట్లాడిస్తా” అని చంద్రబాబు చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు టికెట్ నమూనాను ఈ సందర్భంగా మంత్రులకు సీఎం చూపించారు.

# తెలంగాణ మోడలే దేశానికి రోల్ మోడల్

**విశ్వంభర, ఢిల్లీ:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు అడ్డుపడుతున్న కేసీఆర్, రామచందర్ రావు, బండి సంజయ్, కిషన్ రెడ్డి మనకు సవాల్ కాదని మన పోటీ ప్రధాని నరేంద్ర మోడీ, ఢిల్లీలోని భారత ప్రభుత్వం మీద అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మోడీ మెడలు వంచైనా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించేందుకే జంతర్ మంతర్ వేదికగా కాంగ్రెస్ పోరుబాట పట్టామన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద చేపట్టిన బీసీ మహాధర్నాలో మాట్లాడిన రేవంత్ రెడ్డి.. ‘అయ్యా ప్రధాని మోడీగారు.. మీ గుజరాత్ నుంచి గుంట భూమి మేము అడగడం లేదు. మీ పోరుబందర్ పోర్టు నుంచి చుక్క నీళ్ల అడగలేదు. మాతెలంగాణ గడ్డమీద మా బలహీన వర్గాల ప్రజలకు మేము 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చుకుంటామంటే వీగుజరాతోలకు వచ్చిన కుపు మంట ఏమిటని ప్రశ్నించారు. జంతర్ మంతర్ వద్ద నుంచి నేను సవాల్ విసురుతున్నా.. మోడీ,ఎన్డీయే ప్రభుత్వం మా డిమాండ్ ను ఆమోదిస్తారా? లేక ఎర్రకోట మీద మూడు రంగుల జెండా ఎగురవేసి రాహుల్ గాంధీ దేశ ప్రధానిగా చేసి ఓబీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించుకుంటామన్నారు. విద్యా, ఉద్యోగాలు, రాజకీయాల్లో ఓబీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని అసెంబ్లీ ముక్తకంఠంతో 4 కోట్ల తెలంగాణ ప్రజలు విజ్ఞప్తి చేస్తే మా ఆలోచనలు, మా బిల్లులను తుంగలో తొక్కే అధికారం ఎవరిచ్చారని మోడీని, బీజేపీని సీఎం ప్రశ్నించారు. నరేంద్ర మోడీమా బద్ధ శత్రువు అని బీసీలకు న్యాయం చేయాలనే ఆలోచన లేదన్నా రు. మోడీ ఆలోచనలు ఎలా ఉన్నా మోడీ మోచేతి నీళ్లు తాగే రామచందర్ రావు,బండి సంజయ్, కిషన్ రెడ్డికి ఏం పోయే కాలం వచ్చిందని ప్రశ్నించారు. మీరు మళ్లీ తెలంగాణకు రారా? తెలంగాణ బలహీనవర్గ ప్రజల ఓట్లు మళ్లీ అడగరా? తెలంగాణ ప్రజలతో మీ అవసరం తీరిపోయిందా? అని ప్రశ్నించారు. తెలంగాణలో అధికారంలోకి వస్తే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని భారత్ జోడో యాత్రలో రాహుల్ హామీ ఇచ్చారు. కామారెడ్డిలో జరిగిన బీసీ డిక్లరేషన్ సభలో దీనిపై భరోసా ఇచ్చాం. దేశంలో గతంలో ఏ సీఎం చేయని సాహసం మేం చేసి చూపించాం. కులగణనతో చరిత్రలో నిలిచిపోయే అవకాశం నాకు దక్కిందన్నారు.

**బీఆర్ఎస్ పేగు బంధం తెగిపోయిందా?**

మా దీక్షను కేటీఆర్ డ్రామా అని అంటున్నారు. కానీ కేటీఆర్ పేరులోనే డ్రామా ఉంది. నీ ఇంట్లో, ఒంట్లో, నీ రక్తంలోనే డ్రామా ఉందని డ్రామాలు వేసుకుంటునే నీ కుటుంబం బతుకుతోందని కేటీఆర్ కు కౌంటర్ ఇచ్చారు. మీ ఇంట్లోనే ఒకరు బీసీలకు అనుకూలం అంటే మరొకరు వ్యతిరేకిస్తున్నారు. మూడో వ్యక్తి మధ్యస్థం అంటున్నారు.అటు ఇటు కానోడు కూడా నా గురించి మాట్లాడుతున్నాడు అంటూ సీఎం ఘాటు వ్యాఖ్యలు చేశారు. బీజేపీ నాయకులు మోడీ మోచేతి నీళ్లు తాగి బతకొచ్చు. మరి బీఆర్ఎస్ వాళ్లు మోడీ చెప్పులు మోచి బతుకుతున్నారా?

మీరు మాకు అండగా నిలబడకుండా మోడీతో ఎందుకు అంటకాగుతున్నారు అని నిలదీశారు. మీకు తెలంగాణతో పేరు బంధంతో పాటు ఇక పేగు బంధం కూడా తెగిపోయిందా? అని ప్రశ్నించారు. ఈధర్నాకు బీఆర్ఎస్ ఎందుకు రాలేదని నిలదీశారు. మన దీక్ష బీఆర్ఎస్ వాళ్లకు డ్రామాలా కనిపిస్తోందా అబీసీలను అడిగారు. మాకు చిత్తశుద్ధి ఉంది కాబట్టే వందేళ్ల సమస్యకు ఏడాదిలో పరిష్కారం చూపించామన్నారు. నువ్వా మా చిత్తశుద్ధిని ప్రశ్నించేది? నీ దిక్కుమాలిన మాటలు, నీ దివాళకోరుతనం బండకేసి కొట్టినా? మీ బుద్ధిమారలేదని ధ్వజమెత్తారు. కేసీఆర్ బలహీనవర్గాలపై కక్షతో 50 శాతం మించకుండా చట్టం చేశారని కేసీఆర్ చేసిన చట్టం గుదిబండగా మారిందన్నారు.

**దేశ రాజకీయాల్లో తెలంగాణ మోడల్ సునామీ..**

కాంగ్రెస్ చిత్తశుద్ధిని ఎవరు ప్రశ్నించడలేరని తెలంగాణ మోడలే దేశానికి రోల్ మోడల్ అయిందన్నారు. కులగణన, 42 శాతం రిజర్వేషన్లతో ఈ తెలంగాణ మోడల్ దేశ రాజకీయాల్లో సునామీ సృష్టించబోతున్నదని ఈ సునామీలో ఎన్డీయే బంగాళాఖాతంలో కలిసిపోతుందని మోడీ కుర్చీ దిగిపోబోతున్నారని అన్నారు. నరేంద్ర మోడీని అటల్ బిహార్ వాజ్ పేయి, ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ చాలా కాలంగా చూస్తున్నారు. కానీ మోడీ మీరు కుర్చీ దిగొద్దు. వాజ్ పేయ్, ఆర్ఎస్ఎస్ చేయలేని పనిని 2029 ఎన్నికల్లో రాహుల్ గాంధీ నేతృత్వంలో మోడీని గద్దెదించుతామన్నారు. ఇదే మా శపథం అని జంతర్ మంతర్ సాక్షిగా చెబుతున్నాన్నారు.



మోడీ లేకుంటే బీజేపీకి 150 సీట్లు కూడా రావని బీజేపీ ఎంపీ నిశికాంత్ దూబే అంటున్నారు. కానీ నిశికాంత్ దూబే మీరు డైరీలో రాసుకోండి. మోడీ పేరుతోనే మీరు వచ్చే ఎన్నికలకు రావాలని 150 కంటే ఒక్క సీటుకూడా ఎక్కువ రానివ్వమన్నారు.

**రాహుల్ మాటకు ఎదురొస్తే మరణశాసనమే..**

ఇవాళ మోడీకి ఉన్న మార్గం ఒక్కటే. గద్దెమీదుంటే మా బీసీ బిల్లులు ఆమోదించండి. లేదా మిమ్మల్ని గద్దె దించే 42 శాతం రిజర్వేషన్లు సాధించుకుంటామన్నారు. మోడీ, బీజేపీ నాయకులు తెలంగాణ ప్రజల పోరాట శక్తిని తక్కువ అంచనా వేస్తున్నారు. ఓబీసీలకు కులగణన చేసి రిజర్వేషన్లు ఇవ్వాలని రాహుల్ గాంధీ కంకణబద్ధుడై బయలుదేరారు. దేశం నలుమూలలుగా ఇది ఎజెండాగా మారింది.

తెలంగాణ ఆదర్శంగా నిలబడింది. రాహుల్ గాంధీ మాటే శిలాశాసనంగా మారింది.దీన్ని ముందుకు తీసుకువెళ్లాల్సిన బాధ్యత నాది, మా మంత్రి మండలిది. ఎవరైనా రాహుల్ గాంధీ శిలాశాసనానికి ఎదురొస్తే వారి పాలిట మరణశాసనం తెలంగాణ రాష్ట్రం రాయబోతున్నదన్నారు. మేము పంపిన రెండు బిల్లులు తక్షణమే ఆమోదించాలి. మేము పంపిన ఆర్డినెన్స్ ను ఆమోదించండి. లేదా ఇక మళ్లీ మేము ఢిల్లీ వచ్చేది ఉండదని మీరు మా గల్లీకి వస్తారు కదా అక్కడే పట్టుకుంటామన్నారు.

# జంతర్‌మంతర్‌లో చేపట్టిన దీక్ష నాటకమే..

మొదటిపేజీ తరువాయి...

**విశ్వంభర, తెలంగాణ బ్యూరో:** బీసీ రిజర్వేషన్లకు సాధనకు బుధవారం ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద కాంగ్రెస్ పార్టీ చేపట్టిన దీక్ష అంతా నాటకమేనని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు అన్నారు. ఇవాళ ఆయన అసిఫాబాద్‌లో మీడియాతో మాట్లాడారు. బీసీ రిజర్వేషన్ల బిల్లుపై చర్చించేందుకు తమకు రాష్ట్రపతి కనీసం అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదని సీఎం రేవంత్ రెడ్డి చేసిన ఆరోపణలకు రాంచందర్ రావు కౌంటర్ ఇచ్చారు. అసలు జంతర్‌మంతర్ వద్ద జరిగేదంతా నాటకమేనని అన్నారు. బీసీలపై కాంగ్రెస్ పార్టీకి ఏ మాత్రం చిత్తశుద్ధి లేదని.. ఒకవేళ ఉంటే బీసీ రిజర్వేషన్లలో ముస్లింలను చేర్చకుండా కేంద్రానికి 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లును కేంద్రానికి పంపించాల్సి ఉండే అని కామెంట్ చేశారు. రిజర్వేషన్లపై అసలు రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ అవసరమే లేదన్నారు. రేవంత్ రెడ్డికి రాహుల్ గాంధీ కంటే కేంద్ర మంత్రులే ఎక్కువ సార్లు అపాయింట్‌మెంట్ ఇచ్చారని సెటైర్లు వేశారు. రాహుల్ గాంధీ కంటే రేవంత్ రెడ్డి, ప్రధాని నరేంద్ర మోడీతో పాటు అమిత్ షాలనే ఎక్కువగా కలిశారని తెలిపారు.

# తెలంగాణ బీసీలను బీజేపీ మోసం చేస్తోంది

మొదటిపేజీ తరువాయి...

**విశ్వంభర,తెలంగాణ బ్యూరో:** తెలంగాణరాష్ట్రంలో ప్రస్తుతం 42 శాతం బీసీ రిజర్వేషన్ల అంశం హాట్ టాపిక్ గా నడుస్తుంది. ఓ పక్క ఢిల్లీలో కాంగ్రెస్ ధర్నాలు చేస్తుంటే.. తెలంగాణలో జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత వరుస కార్యక్రమాలు నిర్వహిస్తుంది. ఇందులో భాగంగా మంగళవారం ఆమెనిరాహార దీక్ష కూడా చేశారు. అయితే కోర్టు నోటీ సులకారణంగా దీక్షను విరమించుకున్న సంగతి తెలిసిందే. అయితే ఇదే అంశంపై బుధవారం కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మోసం చేసి.. ముస్లింలకు బీసీ రిజర్వేషన్లు ఇచ్చే పన్నాగంలో ఉందని, కేంద్రం ఈ బిల్లును ఒప్పుకోదని స్పష్టం చేశారు.బండి వ్యాఖ్యలపై ఎమ్మెల్సీ కవిత బుధవారం స్పందిస్తూ.. బీసీల నోటి కాడ ముద్దను బీజేపీ గుంజుకునే ప్రయత్నంచేస్తోందని మండి పడ్డారు. అలాగే బీజేపీబీసీ వ్యతిరేక వైఖరిని ప్రజలంతా గమనిస్తున్నారని, తెలంగాణ ప్రభుత్వం 42% రిజర్వేషన్లలో ముస్లింలు ఉన్నారో లేదో క్లారిటీగా చెప్పలేదని, ప్రభుత్వం చెప్పకముందే బండి సంజయ్ ఎందుకు ముస్లింల రిజర్వేషన్ల గురించి మాట్లాడుతున్నారని ప్రశ్నించారు. తెలంగాణ బీసీలను బీజేపీ మోసం చేస్తోందని ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు.

# చైనా పర్యటనకు ప్రధాని.. షెడ్యూల్ ఖరారు..

మొదటిపేజీ తరువాయి...

విశ్వంభర, నేషనల్ బ్యూరో: ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ త్వరలో చైనాలో పర్యటించనున్నారు. ఈ మేరకు షెడ్యూల్ ఖరారైంది. తియాంజిన్ వేదికగా ఆగస్టు 31, సెప్టెంబర్ 1 తేదీల్లో జరగనున్న షాంఘై సహకార సదస్సు లో ఆయన పాల్గొననున్నారు. గల్వాన్ ఘటన తర్వాత ప్రధాని మోడీ చైనాలో పర్యటనకు వెళ్లడం ఇదే తొలిసారి. ఈ పర్యటనలో రష్యా అధ్యక్షుడు పుతిన్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌లతో మోడీ ప్రత్యేకంగా భేటీ అయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. గతేడాది కజాన్‌లో జరిగిన బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో జిన్‌పింగ్‌తో మోడీభేటీ అయిన విషయం తెలిసిందే.తొలిసారిగా 2015లో బీజింగ్‌కు వెళ్లిన భారత ప్రధాని.. ఇప్పటివరకు ఐదుసార్లు ఆ దేశంలో పర్యటించారు. 2019లో చివరిసారిగా చైనాలో పర్యటించారు. ఆ తర్వాత 2020లో లద్దాఖ్ సరిహద్దుల్లో భారత్–చైనా సైనికుల మధ్య ఘర్షణతో ఇరుదేశాల మధ్య దౌత్య సంబంధాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. వీటి పునరుద్ధరించేందుకు సైనిక, దౌత్యాధికారుల మధ్య అనేక దఫాల్లో చర్చలు జరగ్గా ఇటీవలే కొంత పురోగతి కనిపిస్తోంది. చైనాలో ఈ ఏడాది జూన్‌లో జరిగిన ‘షాంఘై సహకార సంస్థ’ సభ్యదేశాల రక్షణ మంత్రుల సదస్సులో కేంద్ర మంత్రి రాజ్‌నాథ్



సింగ్ పాల్గొన్నారు. పాక్ ప్రేరేపిత సీమాంతర ఉగ్రవాదం, పహల్గాం ముష్కర దాడులను ప్రస్తావించకపోవడంపై తీవ్రంగా పరిగణించిన భారత్.. ఉమ్మడి ప్రకటనపై సంతకం చేసేందుకు నిరాకరించింది. దీంతో ఎలాంటి ఉమ్మడి ప్రకటన లేకుండానే నాటి చర్చలు ముగిశాయి. అనంతరం జులైలో జరిగిన విదేశాంగ మంత్రుల సదస్సులో భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ పాల్గొన్న సంగతి తెలిసిందే.మరోవైపు భారత్‌పై సుంకాలు విధించిన ట్రంప్.. రష్యాతో ముడిచమురు కొనుగోలును తీవ్రంగా వ్యతిరేకిన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని విధిస్తామంటూ హెచ్చరిస్తున్నారు. ఇదే సమయంలో రష్యా మాత్రం భారత్‌కు మద్దతుగా నిలుస్తోంది. ఇదే సదస్సులో రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో మోదీ భేటీ అయ్యే అవకాశం ఉంది.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించి తీరుతాం

### డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

మొదటిపేజీ తరువాయి...



విశ్వంభర, తెలంగాణ బ్యూరో: ఏ నిబద్ధతతో అయితే విద్య, ఉద్యోగ అవకాశాల్లో 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తామని చెప్పామో అదే నిబద్ధతతో చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి అప్పగించిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. కేంద్ర ప్రభుత్వం చట్టానికి ఆమోదం తెలపాల్సిందే అని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్లను ఆమోదించుకుని రాష్ట్రంలో స్థానిక ఎన్నికలు నిర్వహించాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. కుల గణన తర్వాత బీసీ రిజర్వేషన్లను బిల్లుగా మార్చి కేంద్రానికి పంపినట్టు చెప్పారు. ఇది కాంగ్రెస్ పార్టీ అంశం కాదని కేంద్ర ప్రభుత్వం , రాష్ట్ర ప్రభుత్వం మధ్య అంశం అని స్పష్టం చేశారు. రాష్ట్రపతి బిల్లును ఆమోదించాలని కోరారు. ఆమోదించడం ద్వారా రాష్ట్రంలోనే కాకుండా దేశంలోని బీసీలందరికీ సంక్షేమాన్ని అందిస్తామని సంకేతాన్ని ఇవ్వాలన్నారు. ఇండియాలోని అన్ని పార్టీలు తెలంగాణ బీసీ రిజర్వేషన్ల బిల్లుకు మద్దతు ప్రకటిస్తున్నాయని చెప్పారు.

## సృష్టి ఫెర్టిలిటీ కేసులో కీలక పరిణామం... 9 మంది ఏజెంట్ల అరెస్ట్



మొదటిపేజీ తరువాయి...

సరోగసీ పేరుతో ఏజెంట్ల ద్వారా కొనుగోలు చేసిన పిల్లలను నమ్రత తన క్లయింట్‌లకు అంటగట్టేవారు. సుమారు 50 మంది నుంచి ఆమె రూ.12 కోట్లు వసూలు చేశారు. నమ్రత ఆస్తుల వివరాలు కోరుతూ రిజిస్ట్రేషన్ శాఖకు గోపాలపురం పోలీసుల లేఖ రాశారు. హైదరాబాద్‌తో పాటు విశాఖపట్నం, విజయవాడలో కమర్షియల్ ప్లాట్లు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ కేసులో నమ్రత తర్వాత నిందితులు సంతోషి, కల్యాణి కీలకంగా ఉన్నట్లు పోలీసులు నిర్ధరించారు. సంతోషి 16 మంది ఏజెంట్లతో కార్యకలాపాలు జరిపినట్లు సమాచారం. ఏపీలో మరికొంతమందిని నియమించుకుని వసూళ్లకు పాల్పడినట్లు తెలుస్తోంది. మరోవైపు ఈ వ్యవహారంలో మరో కేసు నమోదైంది. హైదరాబాద్‌కు చెందిన దంపతుల ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో ఇప్పటివరకు 26 మందిని అరెస్ట్ చేయగా.. 7 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. మరోసారి డాక్టర్ నమ్రతను కస్టడీకి తీసుకోవాలని పోలీసులు భావిస్తున్నారు.

# బిహార్లో ఓట్ల తొలగింపు బీజేపీ కుట్ర..

## సిపిఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ



విశ్వంభర, హైదరాబాద్ః బిహార్ రాష్ట్రంలో జరగనున్న ఎన్నికల్లో తనకు వ్యతిరేకంగా ఉన్న ఓట్లను తొలగించాలని, అక్రమ మార్గాల్లో అధికారంలోకి రావాలని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) కుట్ర పన్నుతోందని సిపిఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ తీవ్రంగా విమర్శించారు. సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సమావేశం బుధవారం హైదరాబాద్లోని ఎంబి భవన్లో ఎస్. వీరయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర రాజకీయ పరిస్థితులు, భవిష్యత్ కర్తవ్యాలపై చర్చించామని జాన్ వెస్లీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఎన్నికల కమిషన్ సుమారు 64 లక్షల ఓట్లను తొలగించింది. ఇందులో అధికంగా మైనారిటీలు, ప్రతిపక్షాలకి చెందిన ఓటర్లే ఉండటం గమనార్హం. బీజేపీ అనుకూలంగానే ఈ చర్యలు జరుగుతున్నాయి. ఎస్సీ నియోజకవర్గాల్లోనైతే 40 నుంచి 60 శాతం వరకు ఓట్లను తొలగించారు," అని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ అండదండలతో ఎన్నికల కమిషన్ ఉపయోగించి బీజేపీ బిహార్లో అధికారాన్ని పొందాలనే కుట్ర చేస్తోందని దీనికి నిరసనగా, ఆగస్టు 8న తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా జిల్లాలు, మండలాల స్థాయిలో నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నాం,"అన్నారు. ఆనంతరం బీసీలకు సంబంధించిన అం శాలపై మాట్లాడుతూ, "తెలంగాణలో బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు అయ్యేలా కేంద్రం పార్లమెంట్ లో చట్టం చేసి, దానిని 9వ షెడ్యూల్లో చేర్చాలి. ఈ డిమాండ్ తో ఆగస్టు 9, 10 తేదీల్లో అన్ని జిల్లా కేంద్రాల్లో ధర్నాలు చేపడతాం," అని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బీజేపీపై ఆరోపణలు చేస్తూ, "బీజేపీ పాలిత రాష్ట్రాలైన గుజరాత్, ఉత్తరప్రదేశ్లో మైనారిటీలకు బీసీ రిజర్వేషన్లు అమలుచేస్తూ, తెలంగాణలో మాత్రం వ్యతిరేకంగా వ్యవహరించడం ప్రచండమైన ద్వంద్వ చిత్రనాటకమే కాదు, న్యాయ విరుద్ధం కూడా. మతంపై కాకుండా, సామాజికంగా వెనుకబడిన దాని ఆధారంగా రిజర్వేషన్లు అమలు చేయాలని మండల్ కమిషన్ స్పష్టంగా పేర్కొంది," అన్నారు. , "బీసీల రిజర్వేషన్లకు వ్యతిరేకంగా జరుగుతున్న కుట్రలను ఎదుర కొట్టేందుకు రాజకీయంగా ఐక్యత అవసరం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి, కేంద్రంపై ఒత్తిడి తెచ్చేలా కార్యాచరణ చేపట్టాలి. అటువంటి పంథాలో CPI(M) తమ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తోంది," జాన్ వెస్లీ అన్నారు.

# భారత్ ఎవరికీ తలవంచదు..

## ట్రంప్ టారిఫ్లపై హర్ష్ గోయెంకా



విశ్వంభర, నేషనల్ బ్యూరో: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్పై మరో 25 శాతం మేర సుంకాలు విధించడంపై ప్రముఖ పారిశ్రామికవేత్త, ఆర్పీజీ గ్రూప్ ఛైర్మన్ హర్ష్ గోయెంకా స్పందించారు. భారత్ ఎవరికీ తలవంచదని పేర్కొంటూ 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. "మీరు మా ఎగుమతులపై సుంకాలు విధించవచ్చేమో గానీ.. మా సార్వభౌమాధికారంపై కాదు. మీ ఆదేశాల ఒత్తిడి కంటే ఇంధన భద్రతే ముఖ్యం. డిస్కౌంట్లనే మేం ఎంచుకుంటాం. మీరు సుంకాలు పెంచండి.. మేం మా సంకల్పాన్ని పెంచుకుంటాం. మెరుగైన ప్రత్యామ్నాయాలు కనుగొని స్వావలంబనను సాధిస్తాం. భారత్ ఎవరికీ తలవంచదు" అని పేర్కొన్నారు.

**పరిణామాలేంటో ట్రంప్కు తెలియట్లేదు: శరద్ కోహ్లీ**

భారత్పై అదనంగా 25 శాతం సుంకాలు విధిస్తూ అమెరికా తీసుకున్న నిర్ణయం స్వీయ విధ్వంసకరమని ఆర్థికరంగ నిపుణులు శరద్ కోహ్లీ అన్నారు. దాని వల్ల జరిగే పరిణామాలేంటో ట్రంప్నకు తెలియదన్నారు. 'బలమైన మిత్రదేశంతో ఆయన శత్రుత్వాన్ని సృష్టించడానికి ప్రయత్నిస్తున్నారు. భారత్ అతిపెద్ద ప్రజాస్వామ్యం కలిగిన దేశం. భారత్, అమెరికా సహజ మిత్రులు. అమెరికా ప్రజలు తమ సాంకేతిక పరిజ్ఞానం విషయంలో, వైద్యరంగానికి సంబంధించినంతవరకు భారత్పైనే ఆధారపడతారనే వాస్తవాన్ని ట్రంప్ మరిచిపోతున్నట్లున్నారని భావిస్తున్నా. మిగతా ప్రపంచం నుంచి తనను తాను దూరం చేసుకుంటున్నారు" అని విశ్లేషించారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లు జరుపుతున్న భారత్పై మరో 25 శాతం సుంకం విధిస్తున్నట్లు ట్రంప్ బుధవారం ప్రకటించారు. ఇప్పటికే భారత్పై 25 శాతం ప్రతీకార సుంకం విధించిన విషయం తెలిసిందే. దీంతో భారత్ నుంచి దిగుమతయ్యే ఉత్పత్తులపై 50 శాతం సుంకం వర్తించనుంది. ఈ మేరకు బుధవారం ఎగ్జిక్యూటివ్ ఆర్డర్పై ట్రంప్ సంతకం చేశారు. రష్యా చమురు కొనుగోళ్ల విషయంలో భారత్పై అక్కసు వెళ్లగక్కుతున్న ట్రంప్.. 24 గంటల్లో భారత్పై భారీ టారిఫ్ వేస్తానని మంగళవారం ప్రకటించిన సంగతి తెలిసిందే. ప్రతీకార సుంకాల్లో భాగంగా ఇప్పటికే విధించిన 25 శాతం సుంకాలు ఆగస్టు 7 నుంచి అమల్లోకి రానుండగా.. కొత్తగా విధించిన 25 శాతం అదనపు సుంకాలు ఆగస్టు 27 నుంచి వర్తింపజేస్తున్నట్లు ట్రంప్ తన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లో పేర్కొన్నారు.

# గాంధీ కుటుంబాన్ని పొగడటానికే కాంగ్రెస్ పార్టీ సభ

## - కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



విశ్వంభర, ఢిల్లీః బుధవారం ఢిల్లీలోని జంతర్మంతర్ లో కాంగ్రెస్ పార్టీ పెట్టుకున్న సభ.. గాంధీ కుటుంబాన్ని పొగడటానికే సరిపోయిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. బుధవారం తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద రాష్ట్రంలో రాజకీయంగా ఎదురవుతున్న ఒత్తిడిని తట్టుకునేందుకు.. గాంధీ కుటుంబం అనుగ్రహం పొందాలన్న లక్ష్యంతో రేవంత్ రెడ్డి.. ఢిల్లీ సభ పెట్టుకున్నారనేది స్పష్టంగా అర్థమవుతోంది. 31 నిమిషాల రేవంత్ రెడ్డి ప్రసంగంలో.. 50 శాతానికంటే ఎక్కువ సమయం, రాహుల్, సోనియా జపం చేయడానికే సరిపోయిందని అన్నారు. బీసీ రిజర్వేషన్లు ఇస్తామని తెలంగాణ ప్రజలకు హామీ ఇచ్చారు. దాన్ని పూర్తిచేసుకోవాల్సిన బాధ్యత కాంగ్రెస్ దే. అందుకోసం న్యాయపరమైన, చట్టపరమైన అంశాలపై దృష్టిసారించి, చిత్తశుద్ధితో పనిచేయాలి తప్ప.. అది చేయలేక, బట్టకాల్చి బీజేపీ మీద వేస్తానంటే చూస్తూ ఊరుకోం. చట్టపరమైన, న్యాయపరమైన ప్రణాళిక లేకుండా.. కామారెడ్డి డిక్లరేషన్ ను ప్రకటించిన రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి.. 18 నెలలుగా ఆ డిక్లరేషన్లో పేర్కొన్న అంశాల అమలు ఊసెత్తడం లేదు. బీసీల సంక్షేమానికి ఐదేళ్లలో లక్షకోట్లు ఇస్తామని చెప్పారు. దీని ప్రకారం ఇప్పటికే కనీసం 40వేల కోట్లు ఇవ్వాలి. కానీ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. వివిధ కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటుచేయాలి. కానీ ఈ దిశగా ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. రజకులు, గౌడ్లు.. ఇలా ఏ ఒక్క బీసీ వర్గాన్ని వదలకుండా అందరినీ నిట్టనిలువునా మోసం చేశారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర అవుతోంది. స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టాలి. కానీ ఎన్నికలు నిర్వహిస్తే ప్రజాక్షేత్రంలో వ్యతిరేకత బయటపడుతుందని గ్రహించి.. రిజర్వేషన్ల పేరుతో డ్రామాలు ఆడుతున్నారు తప్ప.. మీకు బీసీలకు సాధికారత కల్పించే విషయంలో చిత్తశుద్ధి లేదనేది తెలంగాణ బీసీ సమాజానికి అర్థమైంది. అక్కడ ధర్నా చేస్తే.. ఎవరూ పట్టించుకోరని.. ఢిల్లీకి వచ్చి పగటివేషాలు వేస్తున్నారు. పాలనలో వైఫల్యం, రాజకీయంగా వైఫల్యం, ఆర్థిక పరంగా వైఫల్యం ఇలా వరుసగా మీ చేతకాని తనం బయటపడుతుండటంతోనే.. ఢిల్లీలో ధర్నా చేసి.. వాటినుంచి దృష్టి మరల్చే ప్రయత్నం చేస్తున్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల్ సీట్లలో ముస్లింలు పోటీ చేసి, 50 రిజర్వ్డ్ సీట్లలో 31 చోట్ల గెలిచారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ఎవరు అధికారంలో ఉన్నా.. మజ్లిస్ పార్టీ చెప్పినట్లు పనిచేస్తున్నారు. ఇప్పుడు అధికారికంగా 10% ముస్లింలను బీసీల్లో చేర్చి 42% రిజర్వేషన్ అమలు చేస్తే.. బీసీలకు రాజ్యాధికారం కష్టమేననేది తెలంగాణ సమాజానికి అర్థమైంది. ముందుగా.. అశాస్త్రీయమైన సర్వే చేసి, బీసీల సంఖ్యను తగ్గించారు. ఆ తర్వాత దీనికి 10% ముస్లింలను చేర్చి.. బీసీలను మోసం చేస్తున్నారు. నాడు బీఆర్ఎస్ చేసిన తప్పులనే.. నేడు కాంగ్రెస్ కొనసాగిస్తోంది. రాజ్యాంగ విరుద్ధంగా చేపట్టే మతపరమైన రిజర్వేషన్లను బీజేపీ అడ్డుకుని తీరుతుంది. ఎట్టిపరిస్థితుల్లోనూ ముస్లింలతో కూడిన బీసీ రిజర్వేషన్లను బీజేపీ అంగీకరించదు. 1955లో బీసీలకు రిజర్వేషన్లకు కల్పించాలన్న కాకా కాలేల్కర్ కమిషన్ రిపోర్టును నెహ్రూ పక్కన పెట్టారు. ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ కలసి మండల్ కమిషన్ రిపోర్టును ఉద్దేశపూర్వకంగానే విస్మరించారు. ఇలా ప్రతి సందర్భంలోనూ నెహ్రూ కుటుంబం బీసీలకు అన్యాయం చేసింది. వరుసగా మూడు ఎన్నికల్లో దారుణ ఓటమి. కనీసం వంద సీట్లు కూడా దాటని పరిస్థితి. రోజురోజుకూ ప్రజల్లో కాంగ్రెస్ పట్ల పెరుగుతున్న వ్యతిరేకత, మధ్య అధికారం గురించి కాంగ్రెస్ పగటి కలలు కంటోంది. నరేంద్రమోదీ గారిని రేవంత్ రెడ్డి విమర్శిస్తే.. అది ఆకాశం మీద ఉమ్మేయడమే. మోదీ గారి నేతృత్వంలో సుస్థిరమైన పాలన అందుతోంది. అందుకే కనీసం వచ్చే 30 ఏళ్ల వరకు కాంగ్రెస్ కేంద్రంలో అధికారం గురించి ఆలోచించడం మానుకోవడమే ఉత్తమం అని కిషన్ రెడ్డి తెలిపారు.

# పాఠశాల విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం వద్ద ఉద్రిక్తత..

## ఆందోళనకారులు అరెస్ట్



విశ్వంభర, హైదరాబాద్: లక్డీకాపూల్లోని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. జిల్లాల నుంచి భారీగా తరలివచ్చిన మధ్యాహ్నభోజనపథకం కార్మికులు.. కార్యాలయం ముందు ఆందోళనకు దిగారు. ఐదు నెలల జీతాలు, పెండింగ్ బిల్లులు చెల్లించాలని కార్మికులు ధర్నా నిర్వించారు. జీతాలు, పెండింగ్ బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రహదారిపై ధర్నాకు దిగడంతో ట్రాఫిక్కు అంతరాయమేర్పడింది. దీంతో ఆందోళనకారులను పోలీసులు బలవంతంగా అరెస్టు చేశారు. ఈక్రమంలో పోలీసులు, కార్మికులకు మధ్య తోపులాట జరిగి కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితి చోటు చేసుకుంది.

## బీసీ బిల్లును రాష్ట్రపతి ఆమోదిస్తే

# గొప్ప ముందడుగు అవుతుంది: రాహుల్ గాంధీ



విశ్వంభర, ఢిల్లీః కులగణన ఆధారంగా సామాజిక న్యాయం కోరుతున్నామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన బీసీ ధర్నాపై ఆయన 'ఎక్స్' వేదికగా స్పందించారు. బీసీ బిల్లును రాష్ట్రపతి ఆమోదించాలనే డిమాండ్తో ధర్నా జరిగినట్లు చెప్పారు. "కాంగ్రెస్ మహాధర్నాకు రాష్ట్రపతి స్పందిస్తారని ఆశిస్తున్నా. బీసీ బిల్లును రాష్ట్రపతి ఆమోదిస్తే గొప్ప ముందడుగు అవుతుంది. ఈ పోరాటం కేవలం తెలంగాణ కోసమే కాదు.. దేశంలోని అణగారిన వర్గాలందరి కోసం. ఈ ధర్నాకు హాజరైన ఇండియా కూటమి నేతలకు ధన్యవాదాలు"అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.


# ప్రముఖ గైనకాలజిస్ట్ లెటర్హెడ్లు వాడిన నమ్రత



విశ్వంభర, హైదరాబాద్: సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ నిర్వాహకురాలు డాక్టర్ నమ్రత కేసులో మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చాయి. సికింద్రాబాద్కు చెందిన ప్రముఖ గైనకాలజిస్ట్ లెటర్హెడ్లను వాడి నమ్రత పలువురికి ఇంజక్షన్లు, మందులు ఇచ్చినట్లు వెల్లడైంది. తన పేరుతో ఉన్న లెటర్ హెడ్ చూసి గైనకాలజిస్ట్ ఆశ్చర్యానికి గురయ్యారు. నమ్రతపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఆమె ఫిర్యాదు చేశారు. సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ కేసులో ఇప్పటికే పోలీసులు నమ్రత సహా పలువురిని అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే.

## మహిళా ఎమ్మెల్యే పట్ల కర్కశంగా

# వ్యవహరించడం సిగ్గుచేటు: హరీశ్రావు



విశ్వంభర, హైదరాబాద్: మొట్టమొదటి మహిళా హోం మంత్రి, సీనియర్ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించిన తీరును మాజీమంత్రి హరీశ్రావు ఖండించారు. ఇందిరమ్మ రాజ్యం అని గొప్పలు చెప్పుకొంటూ మహిళా సభ్యురాలి పట్ల కర్కశంగా వ్యవహరించడం సిగ్గుచేటని మండిపడ్డారు. రేషన్ కార్డుల విషయంలో ప్రభుత్వాన్ని నిలదీయడమే సబిత చేసిన తప్పా అని ప్రశ్నించారు. మంత్రి సమక్షంలోనే కాంగ్రెస్ నాయకులు వీధి రౌడీలుగా బెదిరింపులకు పాల్పడుతుంటే అడ్డుకోవాల్సిన పోలీసులు వారితో కలిసి మహిళా ఎమ్మెల్యేపై దౌర్జన్యానికి పాల్పడటం దుర్మార్గమని విమర్శించారు. ఆమెపై అనుచితంగా ప్రవర్తించిన పోలీసులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ తాటాకు చప్పుళ్లు, రౌడీ మూకల దాడులకు భారత రాష్ట్ర సమితి భయపడదన్నారు. ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటామని, ప్రజాక్షేత్రంలో వైఫల్యాలను ఎండగడుతూనే ఉంటామని హరీశ్రావు తెలిపారు.

# బీసీ సబ్ప్లాన్పై ఒత్తిడి తెస్తాం

## బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్



విశ్వంభర, హైదరాబాద్: కామారెడ్డి బీసీ డిక్లరేషన్ను అమలు చేయాలనే చిత్తశుద్ధి కాంగ్రెస్కు లేదని భాజపా ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో బిల్లు పెట్టి.. ఢిల్లీలో ధర్నా చేస్తారని తాము అసెంబ్లీలోనే చెప్పామని వ్యాఖ్యానించారు. "ముస్లిం రిజర్వేషన్ల విషయంలో ఇప్పటికీ కాంగ్రెస్ స్పష్టత ఇవ్వట్లేదు. తెలంగాణ వచ్చినప్పుడు బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు ఉండేవి.. ఇప్పుడు ముస్లింలకు 10శాతం ఇస్తే బీసీలకు వచ్చేది 32 శాతమే.. అంటే గతం కంటే 2 శాతంతక్కువ. తెలంగాణలో 42 శాతం బీసీ రిజర్వేషన్లను ఎక్కడ అమలు చేస్తున్నారో రాహుల్ గాంధీ చెప్పాలి. రిజర్వేషన్లను ముస్లింలకు కట్టబెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఢిల్లీలో కాంగ్రెస్ చేస్తోన్న ధర్నా బీసీల కోసం కాదు..ధర్నాలో బీసీలు లేరు. అసెంబ్లీ సమావేశాల్లో బీసీ సబ్ప్లాన్పై ఒత్తిడి తెస్తాం"అని ఎమ్మెల్యే పాయల్ శంకర్ తెలిపారు.

## సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో

# సీఎస్కు ఎన్హెచ్ఆర్సీ షోకాజ్ నోటీసులు




విశ్వంభర, హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్)కు జాతీయ మానవ హక్కుల సంఘం (ఎన్హెచ్ఆర్సీ) షోకాజ్ నోటీసులు జారీ చేసింది. పుష్ప-2 సినిమా ప్రీమియర్ షో సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనపై పోలీసులు ఇచ్చిన నివేదికపై ఎన్హెచ్ఆర్సీ అసంతృప్తి వ్యక్తం చేసింది. మృతురాలి కుటుంబానికి రూ. 5లక్షలు పరిహారం అందించేలా ఆదేశాలు ఎందుకు ఇవ్వకూడదో చెప్పాలని ఆదేశించింది. "ప్రీమియర్ షోకి పోలీసుల అనుమతి లేదని రిపోర్టులో తెలిపారు. అనుమతి లేకుంటే నటుడు, అభిమానులు ఎందుకొచ్చారో తెలియట్లేదు. ముందే చర్యలు తీసుకొని ఉంటే తొక్కిసలాట ఘటన జరిగేది కాదు. పూర్తిస్థాయి దర్యాప్తు చేసి 6 వారాల్లోపు మరో నివేదిక అందజేయాలి" అని సీఎస్ను ఆదేశించింది. నిష్పక్షపాతంగా దర్యాప్తు పూర్తిచేయాలని సీపీకి సూచించింది.

## సరైన సేవలు అందించకపోతే..

# టోల్ వసూలు కుదరదు




విశ్వంభర, తిరువనంతపురంః రోడ్ల విషయంలో ప్రయాణికులకు సరైన సేవలు అందించకపోతే టోల్ రుసుం వసూలు చేయ లేరని జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ , సంబంధిత ఏజెన్సీలకు కేరళ హైకోర్టు స్పష్టం చేసింది. ఎన్హెచ్-544లో ఎడప్పల్లి-మన్నుతి మార్గంలో టోల్ వసూళ్లను తాత్కాలి కంగా నిలిపివేస్తూ మధ్యం తర ఉత్తర్వులు జారీ చేసింది. ఒకవైపు ఫ్లైఓవర్లు, డ్రైనేజీల వంటి నిర్మాణ పనులు.. మరోవైపు సర్వీస్ రోడ్డు సరిగా లేకపోవడంతో హైవేపై ట్రాఫిక్ ఏర్పడుతోందని.. ఇలాంటి పరిస్థితుల్లో టోల్ వసూలు చేయడాన్ని సవాలు చేస్తూ దాఖలైన రిట్ పిటిషన్లపై ఈమేరకు తీర్పు ఇచ్చింది. "హైవేను ఉపయోగించుకున్నందుకు టోల్ చెల్లించాల్సిన బాధ్యత ప్రయాణికులపై ఉంది. అదేవిధంగా.. రోడ్డుపై తమ వల్ల ఎటువంటి అవరోధాలు లేకుండా ట్రాఫిక్ సజావుగా సాగేలా చూసుకోవాల్సిన బాధ్యత ఎన్హెచ్ఏఐ, సంబంధిత ఏజెన్సీలపై ఉంది. ప్రజలకు, ఎన్హెచ్ఏఐకి మధ్య పరస్పర విశ్వాసంతో కూడిన సంబంధం ఉంటుంది. అది ఉల్లంఘనకు గురైన క్షణంలో.. టోల్ వసూలు చేసే హక్కును ప్రజలపై బలవంతంగా రుద్దలేం" అని హైకోర్టు పేర్కొంది. ఈ కేసులో ప్రజాప్రయోజనాలను ఎన్హెచ్ఏఐ విస్మరించిందని, వారి ఫిర్యాదులను పట్టించుకోలేదని గుర్తుచేసింది. టోల్ వసూలు అనేది కాంట్రాక్టుకు సంబంధించిన విషయమని, దానిని అడ్డుకుంటే సంబంధిత చట్టాల కింద తీవ్రమైన పరిణామాలకు దారితీస్తుందని ఎన్హెచ్ఏఐ చేసిన వాదనలను హైకోర్టు తోసిపుచ్చింది. ప్రభుత్వం, ప్రైవేటు సంస్థల మధ్య ఒప్పందాలు.. ప్రజాప్రయోజనాలను మించినవి కావని పేర్కొంది. సరైన సేవలు అందించకపోతే.. కేవలం కాంట్రాక్టు పేరిట టోల్ చెల్లించమని బలవంతం చేయలేరని స్పష్టం చేసింది. ఈ క్రమంలోనే టోల్ వసూళ్లను వెంటనే నాలుగు వారాల పాటు నిలిపివేయాలని ఆదేశించింది. ఈ వ్యవధిలో ప్రజా ఫిర్యాదులను పరిష్కరించేందుకు తగిన నిర్ణయాలు తీసుకోవాలని కేంద్రానికి సూచించింది.

# రేవంత్రెడ్డి పేరు చిరస్థాయిగా నిలిచిపోతుంది: సుప్రియా సూలే



విశ్వంభర, ఢిల్లీః సీఎం అవుతానని రేవంత్రెడ్డి ఎప్పుడూ చెప్పలేదని.. కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని మాత్రమే చెప్పారని ఎన్సీపీ (ఎస్పీ) ఎంపీ సుప్రియా సూలే అన్నారు. ఒక కార్యకర్త.. జీరో నుంచి సీఎం వరకు ఎదిగారని చెప్పారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బీసీ రిజర్వేషన్ల అంశంపై చేపట్టిన ధర్నాకు సుప్రియా సూలే, డీఎంకే ఎంపీ కనిమొళి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సుప్రియా సూలే మాట్లాడారు. "వంచితులు, పీడితుల తరపున రేవంత్రెడ్డి పోరాడుతున్నారు. దేశంలో తొలిసారి 69 శాతం రిజర్వేషన్లను కరుణానిధి అమలుచేశారు. అంబేద్కర్ మాదిరిగానే కరుణానిధి పేరు సువర్ణాక్షరాలతో లిఖిస్తారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో రేవంత్రెడ్డి పేరు కూడా చిరస్థాయిగా నిలిచిపోతుంది. కాంగ్రెస్తో శరద్పవార్కు మంచి అనుబంధం ఉంది. కాంగ్రెస్కు మా పార్టీ అండగా నిలుస్తుంది" అని సుప్రియా సూలే అన్నారు.

# నేతన్నకు కరవైన చేయూత

## (నేడు జాతీయ చేనేత దినోత్సవం)

దేశానికి అన్నం పెట్టే రైతన్న ఎంత ముఖ్యమో, వస్త్రాన్ని అందించే నేతన్నా అంతే ముఖ్యం. మానవాళికి వస్త్రాన్ని అందించిన నేతన్న అతుకు నేడు ఆధునిక యంత్రాలతో పోటీపడలేక ఛిద్రమైంది. మువ్వన్నెల జెండా నేసిన చేనేతకు నేను చేయూత కరువైంది. సనాతన సంప్రదాయాలు కనుమరుగ వుతున్నా, ప్రభుత్వాలు పట్టించుకోకున్నా వారసత్వ వృత్తిని, కళను కాపాడుకునేందుకు చేనేత కార్మికులు ఎంతో శ్రమిస్తున్నారు.
ప్రపంచ ప్రఖ్యాతి పొందిన చేనేత వస్త్రాలు..ఉమ్మడి నల్గొండ జిల్లా నుంచి సుమారు 50 మంది చేనేత హస్తకళల పురస్కారాలను పొందడం ఇక్కడి చేనేత రంగానికి దక్కిన గౌరవం, ముగ్గురికి పద-శ్రీ అవార్డులు వచ్చాయి. ఉమ్మడి నల్గొండ జిల్లాలో భూదాన్ పోచంపల్లి, గట్టుప్పల్, నారాయణపురం, చందూరు, మునుగోడు, పుట్టపాక, కొయ్యలగూ-డెం, నారాయణపురం, సిరిపురం, నెల్లం గ్రా-మాల్లో తయారైన ఇక్కత్ వస్త్రాలు ప్రపంచ ప్రఖ్యాతి పొందాయి.

**నేత కళాకారుల కష్టాలు తీరితేనే ఈ రంగం వెలుగులు...**
చేనేత వస్త్రాలు కళాత్మక రూపాలు, వాటి తయారీకి వెచ్చించాల్సిన కార్మికుల శ్రమ, తయారీకి పట్టే కాలం రెండూ ఎక్కువే. చేనేత పరిశ్రమకు యం-త్రాలతో తయారయ్యే మిల్లు, పవర్ రీమ్ వస్త్రాలతో పోటీ పడే పరిస్థితి లేదు. నేత దళారుల కష్టాలు తీరితేనే ఈ రంగం వెలుగులు విరజిమ్ముతుంది. చేనేత రంగాన్ని మెరుగు పరిచేందుకు చాలా-లంగా కృషి జరుగుతోంది. హ్యాండ్లూమ్ (రిజర్వేషన్ ఆఫ్ ఆర్టికల్స్ ఫర్ ప్రొడక్షన్) యాక్ట్, 1985 ప్రకారం కాటన్, సిల్క్, ఊలుతో తయారయ్యే చీరలు, ధోవతులు, లుంగీలు, తువాళ్లు, అంగవస్త్రాలు, శాలువాలు తదితర పదకొండు రకాల ఉత్పత్తులు చేనేత రంగానికి రిజర్వు చేశారు. చేనేత మగ్గాల-డు అవసరమయ్యే చుట్టల రూపంలో ఉండే నూలు కొరత రాకుండా చూడటం అవసరం. అందుకు గానూ స్పిన్నింగ్ మిల్లులో తయారయ్యే నూలులో ముప్పయిశాతం తప్పనిసరిగా చుట్టల రూపంలోఉండాలనే నిబంధన విధించారు. చేనేత అభివృద్ధికి అనేక పథకాలు జాతీయ స్థాయిలో అమలవుడు-న్నాయి. 2021-26 వరకు అమలు చేయడానికి జాతీయ చేనేత అభివృద్ధి కార్యక్రమాన్ని (ఎస్-చెడిపీ) రూపొందించాడు. ఇందులో పలు పథకాల ద్వారా చేనేత ఉత్పత్తులకు, కార్మికులకు తోడ్పా-టును అందిస్తున్నామని ప్రభుత్వాలు చెబుతున్నా ఇప్పటివరకు దేశంలో అభివృద్ధి చేయడానికి ఎనిమిది పెద్ద చేనేత క్లస్టర్లను గుర్తించారు. వాటిలో ఉత్తరప్రదేశ్లోని వారణాసి, అస్సాంలోని శివసారం 5, తమిళనాడులోని విరుదనగర్, తిరుచ్చి, పశ్చి-మబెంగాల్ లోని ముర్షీదాబాద్, ఆంధ్రప్రదేశ్లోని గుంటూరు, ప్రకాశం జిల్లాలు, ఝార?ండ్ లోని గొడ్డ, దాని చుట్టుపక్కల జిల్లాలు,బీహార్లోని భాగల్పూర్ వంటివి ఉన్నాయి. ప్రభుత్వ పథకాలు చేనేతకు కొంతమేర చేయూత ఇస్తున్నా, తగినంతగా ఆదరణ పెరగడం లేదు. చేనేత కార్మికుల ఆర్థిక స్థితిగతులు పెద్దగా మెరుగుపడటం లేదు.

**చుట్టుముట్టిన సమస్యలు...**
చేనేత ఉత్పత్తులకు పవర్లూమ్, మిల్లు వస్త్రాలు నుంచి తీవ్ర పోటీ ఉంది. ఈ రంగానికి రిజర్వు చేసిన ఉత్పత్తులను పవర్ లూమ్స్ కూడా తయారు చేసి విక్రయిస్తున్నాయి. వాటినీ చేనేత వస్త్రాలుగానే చలామణి చేస్తున్నారు. దానిపల్ల నేత కార్మికులకు తీవ్ర నష్టం వాటిల్లుతోంది. ప్రభుత్వపరంగా చర్యలు తీసుకుంటున్నా, పవర్ లూమ్స్ చేనేత ఉత్పత్తులను తయారుచేసే ప్రక్రియకు అడ్డుకట్ట పడటం లేదు. చేనేత ఉత్పత్తులపై, నూలు, రంగులు మొదలైన ముడి సరకులపై పన్ను పోటు మరో పెద్ద సమస్య, వీటన్నింటిపై జీఎస్టీ ఎత్తివేయాలని చేనేత కార్మికు-లు, కార్మిక సంఘాలు విజ్ఞప్తులు చేస్తున్నా ఫలితం ఉండటం లేదు. అన్ని రకాల వస్త్ర ఉత్పత్తులపై పన్ను పెరిగినా, వివిధ వర్గాల ఆందోళనలతో అమలును నాయిదా వేశారు. ఇలాంటి సమస్యలకు తోడు, చేనేత వస్త్రాల మార్కెట్ విస్తరించక పోవడం ఈ రంగాన్ని పట్టిపీడిస్తోంది.
చేనేత వస్త్రాల గురించిన సరైన అవగాహన ప్రస్తుత యువతదానికి కొరవ-డింది. మరోవైపు యువత అభిరుచులు, ఫ్యాషన్ల గురించిన అవగాహన చేనేత కార్మికులకు ఉండటం లేదు. ఈ పరస్పర అవగాహనా రాహిత్యం చేనేత వస్త్రాల మార్కెట్ విస్తృతికి అడ్డంకిగా మారుతోంది. డిజైన్లు, రంగులు, శైలి మొదలైన అంశాల్లో ఆరు వికీకరణ లేకపోవడం చేనేత మార్కెట్ విస్తరణకు అవరోధమవుతోంది. వీటి ఎగుమతులు కొన్నేళ్లుగా ఏటా రూ.2500 కోట్లు మించి పెరగడం లేదు. ఈ రంగంలోని స్తబ్దత, కార్మికులపై తీవ్ర దుష్ప్రభావం చూపుతోంది

**మారితేనే భవిత..**
చేనేత రంగం ఆధునికతను సంతరించుకొని, ప్రస్తుత ధోరణులకు తగినట్లుగా రూపాంతరం చెందకపోతే భవిష్యత్తు లేదు.. కాబట్టి, ఇందుకు ప్రభుత్వాలతో పాటు ఆ రంగం అభివృద్ధికి కృషిచేస్తున్న వ్యక్తులు, ద సంస్థలు తోడ్పడాలి. ప్రస్తుతం అన్ని రకాల వస్తువుల అమ్మకాలు అధికంగా -రామర్స్ వేదికల ద్వారా జరుగుతున్నాయి. సామాజిక మాధ్యమాల ద్వారా డిజిటల్ మార్కెటింగ్ పెరుగుతోంది. ఇలాంటి అవ-కాశాలను చేనేత కార్మికులు, సంస్థలు ఉపయోగించుకోవాలి. మారుతున్న యువతీయువకుల దుస్తుల శైలిని అధ్యయనం చేయాలి. కొనుగోలుదారుల్లో చేనేత ఉత్పత్తులపై అవగాహన పెంచాలి. ప్రభు-త్వాలు ఇప్పుడప్పుడు తమ ఉద్యోగులు తప్పనిసరిగా వారానికి ఒకరోజు చేనేత ఉత్పత్తులు ధరించాలని సూచిస్తుంటాయి. ఈ సూచనలను ఉద్యోగులు ని-ర్దిష్టంగా పాటిస్తే, సమాజంలోని మిగిలిన వర్గా-లకు స్ఫూర్తిదాయకంగా ఉంటుంది. ప్రభుత్వమే కాకుండా ప్రైవేటు సంస్థలు కూడా ఇటువంటి సూచనలు తమ ఉద్యోగులకు ఇవ్వడం ద్వారా ఈ రంగానికి తోడ్పాటు అందించవచ్చు. చేనేతను రక్షించుకోలేకపోతే ఈ దేశం ఒక గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని కోల్పోతుంది. లక్షలనుంది చేనేత కార్మికుల జీవితాలు రోడ్డున పడతాయి. చేనేత రక్షణకుఅందరూ అండగా నిలవాలి.

**చేనేత కార్మికుల కష్టాలు..**
చేనేత కార్మికులు చెక్కలు ముక్కలు చేసుకొని ఇంటిల్లిపాది శ్రమించి మగ్గాలపై కళాత్మక వస్త్రాలు నే-స్తున్నారు. దేశంలో వ్యవసాయం తరువాత అధిక మందికి ఉపాధి కల్పిస్తుంది చేనేత రంగమే. ప్ర-పంచమంతా మెచ్చిన ఈ వస్త్రాలను తయారు చేసిన వారు మాత్రం జీవితంలో వెలుగు లేదని ఆవేదన వెండుతున్నారు. కొత్త ప్రింటెట్ వస్త్రాలు మార్కెట్లో-కి రావడంతో ఆర్థికంగా ఇబ్బందిపడుతున్నామని.. వేనేత కార్మికులు అవేదన చెందుతున్నారు. చేనేత కార్మికులు నేసిన వస్త్రాలకు మార్కెటింగ్ సౌకర్యం లేకపోవడం పెద్ద సమస్యగా మారింది. టెస్కో కొనుగోలు చేయకపోవడంతో ప్రస్తుతం జిల్లాలో సుమారు రూ.10 కోట్ల విలువైన చేనేత వస్త్రాలు సహకార సంఘాల్లో నిల్వ ఉన్నాయి. కొందరు. వ్యాపారులు పవర్ లూమ్లపై ప్రింటెడ్ చీరలు తయారు చేసి చేనేత వస్త్రాలుగా విక్రయిస్తున్నారు. మార్కెట్లో అతి తక్కువ ధరకే లభిస్తుందడంతో -సుగోలుదారులు ఆ చీరలకి మొగ్గుచూపుతున్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి చేనేత కార్మికులను అదుకోవాలని చేనేత సహకార సంఘాల నాయకులు కోరుతున్నారు. రైతు రుణాలమాఫీ పేరిట రూ.22 వేల కోట్ల మాఫీ చేసాం అని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం, రూ.9 వేల కోట్ల రూపాయల రైతు భరోసా వేశారు. కానీ గత సంవత్సరం కింద సీఎం రేవంత్ రెడ్డి రుణమాఫీ ప్రకట చేసి సంవత్సరం గడుస్తున్నా ఇప్పటివరకు దిక్కే లేదు. 45 కోట్ల రూపాయలను మాఫీ చేయడంలో తర్జన భర్జన పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ... చేనేతల గురించి ఎంతలా ఆలోచిస్తుందో అర్థం చేసుకోవాలి.



**చేనేత రంగాన్ని ఆదుకోవాలి..**
చేనేత వస్త్రాలు కళాత్మక రూపాలు. వాటి తయారీకి వెచ్చించాల్సిన కార్మికుల శ్రమ, తయారీకి పట్టే కాలం రెండూ ఎక్కువే. చేనేత పరిశ్రమకు యంత్రాలతో తయారయ్యే మిల్లు, పవర్లూమ్ వస్త్రాలతో పోటీ పడే పరిస్థితి లేదు. నేత కళాకారుల కష్టాలు తీరితేనే ఈ రంగం వెలుగులు విరజిమ్ముతుంది.చేనేత రంగంలో సమస్యలు కళ్ల ముందు కనిపి స్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని సమగ్ర కార్యాచరణ ఊసే లేదని సహకార సంఘం సిబ్బంది చెబుతున్నారు. సమస్యలు పరిష్కరించాలని ఇటీవల దేవేత మంత్రి, కమిషనర్లకు వినతి పత్రాలు-దజేశామని చెబుతున్నారు. ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహిస్తున్నట్టుగా చేనేత రంగాన్ని అదుకోవాలని కార్మికులు కోరుతున్నారు.




ఏలే మహేష్ నేత
సీనియర్ జర్నలిస్ట్
907056-46377

# విశ్వమానవతా వికాసానికి కృషి చేసిన బహుముఖ ప్రజ్ఞాశాలి

## (నేడు విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ వర్ధంతి)

రవీంద్రనాథ్ ఠాగూర్.. ఈ పేరు తెలియని భారతీయుడు లేరంటే అతిష యోక్తి కాదేమో.. సాహిత్యంలో నోబుల్ బహుమతి పొందిన మొదటి భారతీయుడు రవీంద్రనాథ్ ఠాగూర్. అతడి రచనలు మెచ్చుకునేవారు. ఆయన బహుముఖ ప్రజ్ఞాశాలిగా పేరుగాంచారు. గొప్ప సాహితీవేత్తగా, చిత్రకారుడిగా, సంగీతకారుడిగా గుర్తింపు తెచ్చుకున్నారు. విశ్వకవిగా ప్రసిద్ధిగాంచారు. స్వాతంత్ర్య పోరాటంలో జాతీయ చైతన్యాన్ని రూపొందించడంలో రవీంద్రనాథ్ ఠాగూర్ కీలక పాత్ర పోషించారు.జాతీయ గీత సృష్టికర్త రవీంద్రనాథ్ ఠాగూర్ కోల్ కతాలో 1861 మే 7 జన్మించారు. దేవేంద్రనాథ్ ఠాగూర్, తల్లి శారదా దేవీల పద్నాలుగో సంతానం. రవీంద్రుని బాల్యం చాలా చోద్యంగా గడిచింది. ఆముదం దీపం ముందు పుస్తకం పట్టుకొని కూర్చొని ఆవలిస్తూ కునికిపాట్లు పడుతూ చదివేవాడు. నిద్ర లేవగానే ఇంటి తోటలోకి పోయి ప్రకృతి సౌందర్యాన్ని చూస్తూ పరవశించవాడు. కథలంటే చెవి కోసు కునే రవీంద్రుడు సామాన్య దుస్తులతో, నిరాడంబరంగా పెరిగాడు. బాల్యంలో ఇంట్లోనే నాలుగు గోడల మధ్య ఉండవలసి రావటంతో ఆయనకు బయటి ప్రపంచం అద్భుతంగా తోచేది. ప్రపంచమొక రహస్యమనీ, ఆ రహస్యాన్ని తెలుసుకోవాలనీ కుతూహలపడేవాడు.
పాఠశాలకు వెళ్లడానికి ఇష్టపడని ఠాగూర్ ఇంటి దగ్గరే విద్యను అభ్యసించారు. ఉదయం గణితం, చరిత్ర, భూగోళ పాఠాలను, సాయంత్రం చిత్రలేఖనం, ఆటలు, ఇంగ్లీషును అభ్యసించేవారు. ఆదివారాలలో సంగీత, భౌతిక శాస్త్రం ప్రయోగాలు, సంస్కృత వ్యాకరణం నేర్చుకొనేవారు. బెంగాలీతోపాటు ఆంగ్ల భాషల్లోనూ పట్టు సంపాదించిన రవీంద్రుడు కాళిదాసు, షేక్స్పియర్ రచనలను ఎక్కువ ఇష్టంగా చదివేవారు. సాహిత్యానికీ, బహుభాషా పాండిత్యానికీ, లలితకళలకూ, ఆధ్యాత్మిక చింతనకీ ఆలవాలమైన ఠాగూర్ కుటుంబంలో పుట్టిన రవీంద్రుడు 8 ఏళ్ళ వయస్సులోనే ఒక ఫ్రెంచి కవితకి అనువాదం చేశాడు. ఉన్నత విద్య కోసం ఇంగ్లాండుకు వెళ్లిన రవీంద్రుడు ప్రొఫెసర్ మార్లే ఉపన్యాసాలు విని ఆంగ్ల సాహిత్యంపై మరింత అభిరుచి పెంచుకున్నారు. సాహితీవేత్తల ప్రసంగాలు విని వారితో సంభాషించి నాటకాలు, సంగీత కచేరీలకు హాజరై ఆంగ్ల సంస్కృతీ సంప్రదాయాలను ఆకళింప జేసుకున్నారు. అక్కడ తన అనుభవాలను స్నేహితుడు భారతికి లేఖలుగా రాసేవాడు. ఇంగ్లండులో ఉండగానే భగ్న హృదయం అనే కావ్యాన్ని విశ్వకవి రచించాడు. విర్గరేర్ స్వప్న బంగ, సంగీత ప్రభాత అనే భక్తి గీతాలను కూడా రాశారు. రవీంద్రుని రచనల్లో గీతాంజలి గొప్పది. బెంగాలీ భాషలో రచించిన భక్తి గీతాలను గీతాంజలి పేరుతో ఆంగ్లంలోకి అనువదించారు. అనంతరం దీన్ని అనేక ప్రపంచ భాషలలోకి తర్జుమా చేశారు. ప్రపంచ సాహిత్యంలో ఇది ఓ గొప్ప రచన. మానవుని కృంగదీసే నిరాశ నిస్పృహలు, సకల సృష్టిని ప్రేమభావంతో చూసి శ్రమ గొప్పదనాన్ని సూచించే మహత్తర సందేశం గీతాంజలిలోని ముఖ్యాంశం. ఈ రచనకే 1913 సాహిత్యంలో నోబెల్ బహుమతి లభించింది. విశ్వకవి అనే బిరుదును సాధించి పెట్టింది. అంతేకాదు నోబెల్ పొందిన తొలి భారతీయుడిగానే కాదు ఆసియాలోనే తొలి వ్యక్తిగా రికార్డులకు ఎక్కారు. రవీంద్రుడు కేవలం రచయితగానే కాదు, చిన్నారుల హృదయాలను వికసింపజేసే ప్రాచీన గురుకులాల తరహాలోనే శాంతినికేతన్గా ప్రసిద్ధి గాంచిన విశ్వభారతి విశ్వవిద్యాలయాన్ని స్థాపించారు. ఐదుగురు విద్యార్థులతో ఆరంభించిన విశ్వభారతి క్రమంగా విస్తరించింది. ఉపాధ్యాయుల ఇళ్లలో విద్యార్థులు భోజనం చేసేవారు. ప్రాతఃకాలంలో నిద్ర లేచి కాలకృత్యాలు తీర్చుకొని, తమ గదులను తామే శుభ్రంచేసి స్నానం చేయడం, ప్రార్థనలు చేయడం, నియమిత వేళలలో నిద్ర పోవడం వారి దినచర్య. ఆరోగ్యం, పరిశుభ్రత, వాక్కు శుద్ధి, పెద్దలను, గురువులను గౌరవించడం ఇక్కడ నేర్పేవారు. 1919లో కళాభవన్ను స్థాపించి విద్యార్థులకు విభిన్న కళలను నేర్పించేవారు. గ్రామాభ్యుదయమే దేశాభ్యుదయమని భావించిన రవీంద్రుడు శ్రీనికేతాన్ని నెలకొల్పి, గ్రామ పునర్నిర్మాణానికి ఎంతో కృషి చేశారు. మొదట వాల్మీకి ప్రతిభ అనే నాటకాన్ని రచించిన విశ్వకవి, తరువాత అనేక నాటకాలు రాశారు. రవీంద్రుడి కలం నుంచి జాలువారిన చిత్రాంగద నాటకం ఆయనకు మంచిపేరు తెచ్చింది. ప్రకృతి - ప్రతీక అనే నాటకంలో ప్రపంచాన్ని విడిచి పెట్టిన సన్యాసి కథను వర్ణించారు. కచదేవయాని, విసర్జన, శరదోత్సవ్, ముక్తధార, నటిర్పూజ మొదలగు అనేక నాటకాలను విశ్వకరి రచించాడు. మతాలు వేరైనా పరస్పర స్నేహంతో కలసి మెలసి ఉండాలనే సాంఘిక ప్రయోజనం, సందేశ మిళితమైన 'గోరా' నవల రవీంద్రుని కీర్తిని మరింత ఇనుమడింపజేసింది. రవీంద్రుడి ముందు నుంచి జాతీయభావం ఎక్కువ. హిందూ మేళాలో దేశభక్తి గీతాలను పాడుతూ జాతీభావాలను ప్రచారం చేశారు. పృథ్వీరాజ్ పరాజయం గురించి ప్రబోధాత్మక పద్య నాటకాన్ని రచించాడు. బాల గంగాధర్ తిలక్ను బ్రిటీష్ ప్రభుత్వం నిర్బంధించినపుడు రవీంద్రుడు తీవ్రంగా విమర్శించాడు. బెంగాల్ విభజనకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో కీలక పాత్ర పోషించి, జాతీయ నిధికి విరాళాలు సేకరించారు. ఇక,1896లో జరిగిన కలకత్తా కాంగ్రెస్ సదస్సులో బంకించంద్ర చటర్జీ రచించిన వందేమాతరాన్ని గీతాన్ని తొలిసారి ఆలపించాడు.
రవీంద్రుడు రాసిన జనగణమణను జాతీయ గీతంగా ప్రకటించే ముందు 'వందేమాతరం', 'జనగణమన'లపై దేనిని ప్రకటించాలని సుదీర్ఘ చర్చ, తర్జన భర్జనలు జరిగాయి. అంతిమంగా రవీంద్రుడి 'జనగణమన' దే పైచేయి అయింది. దీంతో రాజ్యాంగ సభ కమిటీ అధ్యక్షుడు బాబూ రాజేంద్ర ప్రసాద్ 1950 జనవరి 24న జనగణమనను జాతీయగీతంగా, వందేమాతరాన్ని జాతీయ గేయంగా ప్రకటించాడు. అదే సమయంలో రెండూ సమాన ప్రతిపత్తి కలిగి ఉంటాయని స్పష్టం చేశాడు.
తన జీవితంపై రవీంద్రుని ప్రభావమెంతో ఉన్నదని జవహర్లాల్ నెహ్రూ స్వయంగా చెప్పుకొన్నాడు. రెండవ ప్రపంచ యుద్ధం ప్రారంభమైనపుడు రవీంద్రుడు మానసికంగా కృంగిపోయి అనారోగ్యానికి గురి అయ్యాడు. తీవ్రంగా వ్యాధితో బాధపడుతూ, చికిత్సకై కలకత్తా నగరానికి వెళ్లాడు. కానీ, ప్రయోజనం లేకపోయింది. రచయితగా, సంగీతవేత్తగా, చిత్రకారునిగా, విద్యావేత్తగా గొప్ప మానవతావేత్తగా టాగూర్ చరిత్రలో నిలిచిపోయాడు. మాతృభూమి, మానవసంబంధాలపట్ల అచంచలమయిన నమ్మకం, ప్రేమాభిమానాలు కలిగి ఉన్న విశ్వకవి రవీంద్రనాథ్ టాగూర్, 1941 ఆగష్టు 7న మరణించాడు.





శ్రీకాకుళ్ల.
రాజు గుప్త
సీనియర్
జర్నలిస్ట్
ప్రజా విశ్వంభర
దిన పత్రిక

# తీవ్ర ఒత్తిడిలో ప్రధాని మోడీ



ఇప్పుడు ఢిల్లీలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. సెప్టెంబర్ లో 75 ఏళ్ళు దాటుతున్న మోడీని పీఎం పదవి నుండి దిగిపోవాలని ఆర్ఎస్ఎస్ డెడ్ లైన్. ఆర్ఎస్ఎస్ మాటలను మోడీజీ వింటలేడు. .బీజేపీలోని 30 మంది సీనియర్ ఎంపీలు మోడీకి వ్యతిరేకంగా ఉన్నారు..మోడీ ఆర్ఎస్ఎస్ మాట వినకపోతే వ్యతిరేకంగా ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నారు. ఈ ఎంపీలంతా ఆర్ఎస్ఎస్ సిద్ధాంతంతో బీజేపీలో ఉన్నవారు. బీజేపీని మొదటి నుండి అభివృద్ధి చేసిన వాళ్లుమోడీ అంతర్జాతీయ స్థాయిలో దౌత్య నీతిలో ఫెయిల్ అయ్యాడు. బీజేపీలో గ్రూపులు మొదలు అయ్యాయి.వసుంధర రాజే సింధియా రాజస్థాన్, ఉమా భారతి, శివరాజ్ సింగ్ చౌహాన్ మధ్య ప్రదేశ్ మాజీ సీఎంలు, రాజ్నాథ్ సింగ్,నితిన్ గడ్కరి కేంద్ర మంత్రి, యోగి యూపీ సీఎం లు బీజేపీ లోనే సెపరేట్ గ్రూపును నడుపుతున్నారు.
ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ మోడీ అంటే ఒంటి కాలు మీద లేస్తున్నాడు. బీహార్ ఎస్ఐఆర్ ఓట్ల తొలగింపు అమెరికా ప్రెసిడెంట్ 25% టారిఫ్, పాకిస్తాన్ తో యుద్ధం సందర్భంగా సీజ్ ఫైర్..మోడీ జీ అసమర్థ పాలనకు నిదర్శనం. ఇక మరోవైపు రాహుల్ గాంధీ, ప్రతి పక్షాల ఇండియా కూటమిబలహీన మైన మోడీ తో యుద్దానికి సై సై అంటున్నాయి. మొత్తం మీద ఇంట బయట అంతర్జాతీయ స్థాయిలో మోడీ తీవ్ర ఒత్తిడిలో ఉన్నారు. బీహార్ ఎన్నికల
తర్వాత మోడీ ఇమేజ్ జీరో అవుతుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అలా జరిగితే మాత్రం ఇండియా కూటమి ఇంకా బలపడుతుంది. మునిగిపోతున్న పడవలో సీబీఎన్ ప్రయాణం చేయడు. సీబీఎన్కి తనకు తన రాష్ట్ర, పార్టీ ప్రయోజనమే ముఖ్యంగా భావిస్తాడు.
అందుకే నిర్ణయం తీసుకుంటాడు. 2019 పార్లమెంట్ ఎన్నికల్లోరాహుల్ గాంధీతో కలిసి పోటీ చేశాడు.ఇప్పుడు తమిళనాడు సీఎంస్టాలిన్, కేరళ సీఎం లతో మంచి సంబంధాలే ఉన్నాయి. తన రాజకీయ శిష్యుడు రేవంత్ రెడ్డి తెలంగాణ సీఎంగా ఉన్నాడు. సీబీఎన్కి కావాలంటే రేవంత్ ద్వారా ఢిల్లీలో ఉన్న రాహుల్ గాంధీకిసమాచారం వెళుతుంది. సీబీఎన్ తెలివైన.. పరిపక్వత చెందిన సీనియర్ నాయకుడు. సీబీఎన్ ఏపీ కి ప్రత్యేక హోదా డిమాండ్ మీద ఇండియా కూటమి వైపు వస్తాడు. ప్రస్తుతం సీబీఎన్కు తప్పని పరిస్థితులు ఏర్పడినవి. ఎన్డీఏ వదిలి ఇండియా కూటమిలోకి వస్తే కూటమి కన్వీనర్ అవుతాడు.కాంగ్రెస్ పార్టీ నుండి పీఎం అభ్యర్థి ఉండడు. రాహుల్ గాంధీ కి ఇప్పుడు తనకి పీఎం కావాలని లేదు. సీబీఎన్ పీఎం అవుతాడు. ఎన్డీఏలోని సెక్యూలర్ పార్టీలను తన వైపుకు తెచ్చుకుంటడు అది ఆయన బాధ్యత అవుతుంది. నితీష్ కుమార్ జేడీయూ 12 ఎంపీలలో ముగ్గురు 03 బీజేపీలో చేరుతారు లేదా సెపరేట్ గ్రూప్గా ఉంటారు. 09 మంది ఎంపీలు సీబీఎన్ కి మద్దత్తు ఇస్తారు. అలాగే ఎకనాథ్ షిండే కి చెందిన 07గురు ఎంపీ లు కూడా సీబీఎన్కి మద్దత్తు ఇస్తారు. యూపీ అజిత్ సింగ్ కుమారుని పార్టీ 02 ఎంపీ లు అనుప్రియ పటేల్ 02 ఎంపీలు అఖిలేష్ ద్వారా సీబీఎన్కి మద్దత్తు ఇస్తారు.మహారాష్ట్రలో మళ్ళీ ఉద్దవ్ థాకరే సీఎం అవుతాడు లేదా ఎకనాథ్ షిండే అవుతాడు. శరద్ పవార్ అజిత్ పవార్ కాంగ్రెస్ ఒక్కటి అవుతాయి. ఏపీలో పీకే డీసీఎం పోస్టు పోతుంది. లోకేష్ సీఎం అవుతాడు.సీబీఎన్ మొత్తం 41 ఎంపీలను కూడకడతాడు.ఫైనల్ గా బీజేపీ మోడీ రూలింగ్ ఫినిష్ అవుతుంది. వెయిట్ ఫర్ నవంబర్ ఇది జరగక పొతే 2026 మార్చ్ నెలలో పార్లమెంట్కు మధ్యంతర ఎన్నికలు వస్తాయి. ఇండియా లో పూర్తిగా రాజకీయ పార్టీల సమీకరణాలు మారుతాయి. అప్పుడు రాహుల్ గాంధీ పీఎం అయ్యే అవకాశాలు లేకపోలేదు. సీబీఎన్ వస్తే పీఎం రాకుంటే పార్లమెంట్కు మధ్యంతర ఎన్నికలు ఖాయం.



బీరయ్య యాదవ్
రాజకీయ
విశ్లేషకులు
నేటివ్ ఇండియన్స్ ఫోరం

# అణు నిరాయుధీకరణకు ఆటంకాలు

అమెరికా రష్యా దేశాల మధ్య అణునిరాయుధీకరణ కోసం దాదాపు నలభై ఏళ్ల క్రితం కుదిరిన చరిత్రాత్మక ఒప్పందమే ఐఎన్ఎఫ్ (ఇంటర్మీడియట్ రేంజ్ న్యూక్లియర్ ఫోర్స్ ట్రీటీ) ఒప్పందం. ఇప్పుడు ఈ ఒప్పందాన్ని ఇక పాటించేది లేదని రష్యా ప్రకటించడం తీవ్ర ప్రకంపనలకు దారితీస్తుందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. అమెరికా రష్యా మధ్య అణ్వాయుధాల పోటీ పెరిగే అవకాశం ఉండడమే కాక, పశ్చిమదేశాల జాతీయ భద్రతకు ముప్పు పొంచి ఉంటుందన్న అనుమానాలు తలెత్తుతున్నాయి. రష్యాను బెదిరించడానికి అమెరికా అధ్యక్షుడు డొనా ల్డ్ ట్రంప్ తీసుకున్న తొందరపాటు చర్యలే ఈ పరిస్థితికి దారి తీసిందని చెబుతున్నారు. ఇది ఐరోపా దేశాలకు ప్రాణసంకటంగా మారనుంది.అమెరికా దళాలు ఫిలిప్పీన్స్లో టైఫూర్ క్షిపణి లాంచర్లను మోహరించడం, ఆస్ట్రేలియా సమీపంలోని టలిస్మాన్ సాబ్రె డ్రిల్స్లో క్షిపణులను పరీక్షించడం తదితర కారణాల వల్లనే ఐఎన్ఎఫ్ ఒప్పందం నుంచి తాము వైదొలగడానికి దారి తీసిందని రష్యా ప్రకటించింది. 1987లో అప్పటి అమెరికా అధ్యక్షుడు రోనాల్డ్ రీగన్, సోవియట్ యూ నియన్ అధినేత మిఖాయిల్ గోర్బచెవ్ ఈ ఐఎన్ఎఫ్ ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ద్వారా అమెరికా, సోవియెట్ యూనియన్ రెండూ మధ్యంతర పరీక్షించడం, నిల్వచేయడం నిషేధించబడింది. 500 కిలోమీటర్ల నుంచి 5500 కిలోమీటర్ల మధ్యలోనివి ఈ ఒప్పందం పరిధిలోకి వస్తాయి. ఈ ఒప్పందం కారణంగానే సోవియట్, అమెరికా దేశాలకు చెందిన దాదాపు 2692 క్షిపణులను ధ్వంసం చేయబడ్డాయి.ఈ ఒప్పందంవల్ల అగ్రదేశాల మధ్య ఉద్రిక్తతలు తగ్గడమే కాక, నాటో కూటమి దేశాలకు కూడా భద్రత కలిగింది. 1991 చివరలో సోవియట్ యూనియన్ విచ్ఛిన్నం తరువాత ఉక్రెయిన్, బెలారస్, కజకిస్థాన్ గణతంత్ర రాజ్యాలుగా వెలిశాయి.

## రషీద్ ఖాన్ నయా చరిత్ర




టి20 ఫార్మాట్‌లో అఫ్గానిస్థాన్ స్టార్ బౌలర్ రషీద్ ఖాన్ సరికొత్త రికార్డును సృష్టించాడు. టి20 ఫార్మాట్‌లో 650 వికెట్లను పడగొట్టిన తొలి బౌలర్‌గా రషీద్ అరుదైన ఘనతను దక్కించుకున్నాడు. ఇంగ్లండ్ వేదికగా జరుగుతున్న ది హండ్రెడ్ లీగ్ ఆరంభ మ్యాచ్‌లో రషీద్ ఈ ఫీట్‌ను సాధించాడు. ఈ టోర్నీలో రషీద్ ఓవల్ ఇన్విన్సిబుల్స్ టీమ్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. లండన్ స్పిరిట్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో రషీద్ అద్భుత బౌలింగ్‌ను కనబరిచి 11 పరుగులకే మూడు వికెట్లను పడగొట్టాడు. ఈ మ్యాచ్‌లో రషీద్ 15 డాట్ బాల్స్ వేశాడు.కాగా, ఈ మ్యాచ్‌లో మూడు వికెట్లను తీసిన రషీద్ టి20 క్రికెట్ చరిత్రలోనే అత్యంత అరుదైన రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. ఇప్పటి వరకు 478 మ్యాచ్‌లు ఆడిన రషీద్ ఏకంగా 651 వికెట్లను పడగొట్టాడు. దీంతో టి20లలో అత్యధిక వికెట్లను సాధించిన బౌలర్‌గా రషీద్ రికార్డు నెలకొల్పాడు. డ్వేన్ బ్రావో (విండీస్) 631 వికెట్లతో రెండో, సునీల్ నరైన్ (విండీస్) 589 వికెట్లతో మూడో, ఇమ్రాన్ తహీర్ (సౌతాఫ్రికా) 547 వికెట్లతో నాలుగో, షకిబ్ అల్ హసన్ (బంగ్లాదేశ్) 498 వికెట్లతో ఐదో స్థానంలో కొనసాగుతున్నారు.

# టీమిండియాలో నయాజోష్

ఇంగ్లండ్‌తో జరిగిన ఐదు మ్యాచ్‌ల సుదీర్ఘ సిరీస్‌ను టీమిండియా 2–2తో సమం చేసి పెను సంచలనం సృష్టించింది. సీనియర్లు విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ, రవిచంద్రన్ అశ్విన్‌లు టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించడంతో భారత్‌కు సిరీస్‌లో ఇబ్బందులు ఖాయమని విశ్లేషకులు సయితం ఓ అంచనాకు వచ్చారు. అనుకున్నట్టే తొలి టెస్టు మ్యాచ్‌లో టీమిండియా ఒత్తిడిని తట్టుకోలేక ఓటమి పాలైంది. 373 పరుగుల భారీ లక్ష్యాన్ని సయితం కాపాడుకోవడంలో భారత్ విఫలమైంది. ఈ మ్యాచ్‌లో గెలిచే స్థితిలో ఉండి కూడా పరాజయం చవిచూసింది. ఈ ప్రదర్శన తర్వాత భారత్ సిరీస్‌లో పుంజుకుంటుందని ఎవరూ ఊహించలేదు. కానీ అందరి అంచనాలను తారుమారు చేస్తూ బర్మింగ్‌హామ్‌లో జరిగిన రెండో టెస్టులో భారత్ రికార్డు విజయాన్ని అందుకుంది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అసాధారణ బ్యాటింగ్‌తో టీమిండియాను ముందుండి నడిపించాడు. తొలి ఇన్నింగ్స్‌లో డబుల్ సెంచరీ, రెండో ఇన్నింగ్స్‌లో హాఫ్ సెంచరీతో ఆకట్టుకున్నాడు. శుభ్‌మన్ గిల్ అద్భుత ప్రదర్శనకు రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, యశస్వి జైస్వాల్, రిషబ్, కెఎల్ రాహుల్‌లు కూడా తమవంతు సహకారం అందించడంతో బర్మింగ్‌హామ్‌లో టీమిండియా చారిత్రక విజయాన్ని సాధించింది. అయితే లార్డ్ వేదికగా జరిగిన మూడో టెస్టులో భారత్ మళ్లీ తడబాటుకు గురైంది. తొలి ఇన్నింగ్స్‌లో కీలక సమయంలో వికెట్లను చేజార్చుకుని భారీ ఆధిక్యాన్ని అవకాశాన్ని చేజార్చుకుంది. మొదటి ఇన్నింగ్స్‌లో యశస్వ జైస్వాల్, కరుణ్‌నాయర్, నితీశ్ రెడ్డితో పాటు కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌లు విఫలమయ్యారు. అయితే రెండో ఇన్నింగ్స్‌లో బౌలర్లు అసాధారణ రీతిలో చెలరేగి పోయారు. సిరాజ్, బుమ్రాలు రెండేసి వికెట్లను పడగొట్టగా, వాషింగ్టన్ సుందర్ నాలుగు వికెట్లతో సత్తా చాటాడు. దీంతో ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్‌లో 192 పరుగులకే కుప్పకూలింది. అయితే ఇంగ్లండ్ ఉంచిన స్వల్ప లక్ష్యాన్ని కూడా భారత్ ఛేదించలేక పోయింది. ఓపెనర్ యశస్వి వరుసగా రెండో ఇన్నింగ్స్‌లోనూ నిరాశ పరిచాడు. కరుణ్ నాయర్ తన పేలవమైన ఫామ్‌ను ఈసారి కూడా కొనసాగించాడు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ కూడా సింగిల్ డిజిట్ స్కోరుకే ఔటయ్యాడు. వికెట్ కీపర్ రిషబ్ పంత్ కూడా జట్టును ఆదుకోలేక పోయాడు. నితీశ్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్‌లు కూడా విఫలమయ్యారు. రవీంద్ర జడేజా ఒక్కడే ఒంటరి పోరాటం చేశాడు. టీమిండియాను గెలిపించేందుకు సర్వం ఒడ్డాడు. అయితే ఇతర ఆటగాళ్లు విఫలం కావడంతో భారత్‌కు ఓటమి తప్పలేదు. ఇంగ్లండ్ బౌలర్ల ధాటికి ఎదురు నిలువలేక టీమిండియా 170 పరుగులకే కుప్పకూలింది. దీంతో ఆతిథ్య టీమ్ 22 పరుగుల తేడాతో అనూహ్య విజయాన్ని అందుకుంది. ఇక మాంచెస్టర్‌లో జరిగిన నాలుగో టెస్టులో టీమిండియా మ్యాచ్‌ను డ్రాగా ముగించి ఔరా అనిపించింది. తొలి ఇన్నింగ్స్‌లో 311 పరుగులు వెనుకబడిన టీమిండియాకు ఈ మ్యాచ్‌లో ఓటమి ఖాయమే అనిపించింది. భారీ లోటుతో రెండో ఇన్నింగ్స్ చేపట్టిన భారత్ ఖాతా తెరవకుండానే రెండు వికెట్లను కోల్పోయింది. ఈ దశలో సీనియర్ ఆటగాడు కెఎల్ రాహుల్, కెప్టెన్ శుభ్‌మన్ గిల్ చిరస్మరణీయ బ్యాటింగ్‌తో జట్టును ఆదుకున్నారు. రాహుల్ తృటిలో సెంచరీ చేసే అవకాశాన్ని చేజార్చుకున్నాడు. కానీ కెప్టెన్ గిల్ శతకంతో అలరించాడు. అయితే రాహుల్, గిల్‌లు వెంటవెంటనే ఔట్ కావడంతో భారత్ కష్టాలు మళ్లీ మొదటికి వచ్చాయి. కానీ ఆల్‌రౌండర్లు రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్‌లు పెను సంచలనమే సృష్టించారు. ఇంగ్లండ్ బౌలర్లపై ఎదురుదాడికి దిగిన సుందర్, జడేజాలు అజేయ శతకాలతో చెలరేగి పోయారు. దీంతో ఓటమి పాలవుతుందని భావించిన టీమిండియా మ్యాచ్‌ను డ్రాగా ముగించి ఔరా అనిపించింది. ఇక ఓవల్‌లో జరిగిన చివరి టెస్టులో అసాధారణ పోరాట పటిమతో అనూహ్యం విజయాన్ని అందుకుంది. ప్రసిద్ధ్ కృష్ణ, సిరాజ్‌లు బంతితో చెలరేగడంతో భారత్ చిరస్మరణీయ విజయం సాధించి సిరీస్‌ను డ్రాగా ముగించింది. ఈ మ్యాచ్‌లో యశస్వి జైస్వాల్ శతకం సాధించగా, వాషింగ్టన్, జడేజాలు మరోసారి కీలక ఇన్నింగ్స్‌లతో జట్టును ఆదుకున్నారు. ఆకాశ్‌దీప్ కూడా అర్ధ సెంచరీతో ఆకట్టుకున్నాడు. రెండో ఇన్నింగ్స్‌లో భారత బౌలర్లు ఒత్తిడిని సయితం తట్టుకుంటూ చారిత్రక ప్రదర్శనతో అలరించారు. దీంతో ఆఖరి మ్యాచ్‌లో టీమిండియా ఆరు పరుగుల తేడాతో ఉత్కంఠ విజయాన్ని సాధించి సిరీస్‌ను డ్రాగా ముగించింది. ఈ ప్రదర్శన టీమిండియాలో కొత్త జోష్ నింపిందనే చెప్పాలి. రానున్న సిరీస్‌లలో మరింత మెరుగ్గా ఆడేందుకు ఇది దోహదం చేస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు.




# ఇంగ్లండ్ జట్టుకు భారీ షాక్..

ఇంగ్లండ్ ఫాస్ట్ బౌలర్ బ్రైడాన్ కార్స్ ది హాండ్రెడ్ లీగ్–2025 నుంచి గాయం కారణంగా వైదొలిగాడు. ఈ ఏడాది సీజన్‌లో కార్స్ నార్తర్న్ సూపర్‌చార్జర్స్ ప్రాతినిథ్యం వహించాల్సి ఉండేది. కానీ అతడు ప్రస్తుతం పాదం, బొటనవేలు గాయంతో బాధపడుతున్నాడు.కార్స్ ఇటీవల భారత్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో భాగమయ్యాడు. బంతితో పాటు బ్యాట్‌తో కూడా ఈ స్పీడ్ స్టార్ రాణించాడు. అయితే గాయం కారణంగా కీలకమైన ఆఖరి టెస్టుకు అతడు దూరమయ్యాడు. ఇప్పుడు వైద్యుల సలహా మేరకు హాండ్రెడ్ లీగ్ నుంచి కూడా తప్పుకొన్నాడు. ఈ విషయాన్ని కార్స్ ధ్రువీకరించాడు.“భారత్‌తో జరిగిన సుదీర్ఘ టెస్టు సిరీస్ అనంతరం వైద్య సిబ్బందితో నా గాయం గురించి సంప్రదింపులు జరిపాను. వైద్యుల సూచన మేరకు ఈ ఏడాది ది హండ్రెడ్‌కు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నాను. ఈ టోర్నీకి నేను దూరంగా ఉన్నప్పటికి నార్తర్న్ సూపర్‌చార్జర్స్ మెరుగైన ప్రదర్శన చేయాలని కోరుకుంటున్నాను.భవిష్యత్తులో ఈ జట్టుకు మళ్లీ ప్రాతినిధ్యం వహించడానికి ఎదురు చూస్తున్నాను” అని ఓ ప్రకటనలో కార్స్ పేర్కొన్నాడు. కాగా ఇంగ్లండ్ జట్టు స్వదేశంలో సెప్టెంబర్‌లో దక్షిణాఫ్రికాతో వైట్‌బాల్ సిరీస్‌లు ఆడనుంది. ఈ సిరీస్‌లకు కూడా కార్స్ దూరమయ్యే అవకాశముంది. అతడు తిరిగి మళ్లీ యాషెస్ సిరీస్‌లో ఆడే సూచనలు కన్పిస్తున్నాయి.



# పాక్‌తో వన్డే సిరీస్.. వెస్టిండీస్ జట్టు ప్రకటన!

పాకిస్తాన్‌తో స్వదేశంలో జరగనున్న మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ కోసం 15 మంది సభ్యులతో కూడా తమ జట్టును వెస్టిండీస్ క్రికెట్ బోర్డు బుధవారం ప్రకటించింది. ఈ జట్టు కెప్టెన్‌గా షాయ్ హోప్ వ్యవహరించనున్నాడు.అదేవిధంగా విధ్వంసకర ఆల్‌రౌండర్ రొమారియో షెఫర్డ్ తిరిగి వన్డే జట్టులోకి వచ్చాడు. షెపర్డ్ ఇంతకుముందు ఇంగ్లండ్, ఐర్లాండ్‌తో జరిగిన వన్డే సిరీస్‌లకు దూరమయ్యాడు. మరోవైపు పాక్‌తో సిరీస్‌కు ఫాస్ట్ బౌలర్ అల్జారి జోసెఫ్, ఆల్‌రౌండర్ జాసన్ హోల్డర్‌కు వర్క్‌లోడ్ మెనెజ్‌మెంట్‌లో భాగంగా సెలక్టర్లు విశ్రాంతి ఇచ్చారు. ఇంతకుముందు టీ20 సిరీస్‌కు కూడా జోసెఫ్ దూరమయ్యాడు. ఈ జట్టులో రోస్టన్ చేజ్, బ్రాండన్ కింగ్, షెర్ఫేన్ రూథర్‌ఫోర్డ్, లూయిస్ వంటి సీనియర్ ఆటగాళ్లు ఉన్నారు. కాగా ఈ మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ ఆగస్టు 8 నుంచి 12 మధ్య జరగనుంది. మొత్తం మూడు మ్యాచ్‌లకు ట్రినిడాడ్‌లోని తరౌబాలోని బ్రియాన్ లారా స్టేడియం ఆతిథ్యమివ్వనుంది.కాగా అంతకుముందు పాక్‌తో టీ20 సిరీస్‌ను 2–1 తేడాతో విండీస్ కోల్పోయింది. ఈ క్రమంలో వన్డే సిరీస్‌ను ఎలా అయినా సొంతం చేసుకోవాలని కరేబియన్ జట్టు పట్టుదలతో ఉంది.




పాక్‌తో వన్డే సిరీస్‌కు విండీస్ జట్టు
షాయ్ హోప్ (కెప్టెన్), జ్యువెల్ ఆండ్రూ, జెడియా బ్లేడ్స్, కీసీ కార్టీ, రోస్టన్ చేజ్, మాథ్యూ ఫోర్డ్, జస్టిన్ గ్రీవ్స్, అమీర్ జాంగూ, షమర్ జోసెఫ్, బ్రాండన్ కింగ్, ఎవిన్ లూయిస్, గుడకేష్ మోటీ, షెర్ఫేన్ రూథర్‌ఫోర్డ్, జేడెన్ సీల్స్ మరియు రొమారియో షెపర్డ్.


## భారీగా పెరిగిన పసిడి ధర



శ్రావణ మాసంలో బంగారం ధరలు షాకిస్తున్నాయి. పెళ్లిళ్ల సీజన్లు మొదలు కావడంతో పసిడి ధరలు బెంబేలెత్తిస్తున్నాయి. గత వారం దాకా హెచ్చుతగ్గులుగా ఉన్న ధరలు ఈ వారం మాత్రం హడలెత్తిస్తున్నాయి. నిన్న స్వల్పంగా పెరిగిన ధర.. ఈరోజు మాత్రం అమాంతంగా భారీగా పెరిగింది. తులం బంగారం ధర రూ. 820 పెరిగింది. ఇక సిల్వర్ ధర కూడా షాకిచ్చింది. కేజీ వెండి ధరపై రూ.2,000 పెరిగింది. 24 క్యారెట్ల గ్రాము బంగారం ధర 820 రూపాయలు పెరిగి.. రూ.1,02, 220 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 22 క్యారెట్ల గ్రాము బంగారం ధర 750 రూపాయిలు పెరిగి.. తులం బంగారం ధర రూ. 93,700 దగ్గర ట్రేడ్ అవుతోంది. మరోవైపు 18 క్యారెట్ల గ్రాము బంగారం ధర 620 రూపాయిలు పెరిగి 10 గ్రాముల ధర రూ.76,700 దగ్గర ట్రేడ్ అవుతోంది.ఇక వెండి ధర కూడా పైపైకి పోతుంది. గత వారం యథాస్థితిలో ఉన్న ధర.. మంగళవార మాత్రం ఏకంగా రూ.2,000 పెరిగింది. కేజీ వెండి రూ.1,15, 000 దగ్గర ట్రేడ్ అవుతుంది. చెన్నైలో మాత్రం కేజీ సిల్వర్ ధర రూ.1, 25, 00 ఉండగా.. ముంబై, ఢిల్లీ, కోల్‌కతా, బెంగళూరులో మాత్రం రూ.1,15,000 దగ్గర ట్రేడ్ అవుతుంది.

## ఎయిర్‌టెల్ లాభంలో భారీ వృద్ధి

భారతి ఎయిర్‌టెల్ జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికంలో రూ.49,463 కోట్ల కన్సాలిడేటెడ్ ఆదా యంపై రూ.5,947.9 కోట్ల లాభం ఆర్జించింది. గత ఏడాది ఇదే కాలంతో పోల్చితే ఆదాయం 28.4శ, లాభం 43శ పెరిగాయి. ఒక్కో కస్టమర్‌పై సగటు ఆదాయం (ఆర్పు) గత ఏడాదితో పోల్చితే రూ.211 నుంచి రూ.250కి పెరిగింది. పోస్ట్ పెయిడ్ సబ్‌స్క్రైబర్లు పెరగడంతో నిర్వహణాపరమైన లాభం 54 శాతం పెరిగినట్టు తెలిపింది.




# చనిపోయినవారి బ్యాంకు అకౌంట్లపై ఆర్బీఐ కీలక నిర్ణయం

మరణించిన ఖాతాదారుల బ్యాంకు ఖాతాలు, సేఫ్ డిపాజిట్ లాకర్లకు సంబంధించిన క్లెయిమ్ సెటిల్మెంట్‌పై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) కీలక నిర్ణయం తీసుకుంది. ఈ సెటిల్మెంట్ ప్రక్రియను ప్రామాణీకరించనున్నట్లు ఆర్బీఐ తెలిపింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మూడో ద్వైమాసిక ద్రవ్యపరపతి విధానాన్ని ప్రవేశపెట్టిన సందర్భంగా ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా ఈ ప్రకటన చేశారు. చనిపోయినవారి బ్యాంకు ఖాతాలలో ఉన్న సొమ్ము, విలువైన వస్తువులను నామినీలకు లేదా చట్టబద్ధమైన వారసులకు అప్పగించడంలో వివిధ బ్యాంకుల్లో భిన్న ప్రక్రియలను అనుసరిస్తున్నారు. దీంతో క్లయిమ్ సెటిల్మెంట్‌లో ఇబ్బందులు, తీవ్ర జాప్యం చోటు చేసుకుంటోంది. బ్యాంకులు అనుసరించే ఈ ప్రక్రియలలో ఏకరూపతను తీసుకురావడమే ఈ చర్య లక్ష్యం. బ్యాంకుల్లో క్లెయిమ్ చేయని డిపాజిట్ల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో ఈ పరిణామం చోటు చేసుకుంది. జూలై 28న పార్లమెంటులో సమర్పించిన ప్రభుత్వ డేటా ప్రకారం, భారతీయ బ్యాంకులు జూన్ 30, 2025 నాటికి రూ .67,000 కోట్లకు పైగా క్లెయిమ్ చేయని డిపాజిట్లను ఆర్బీఐ డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ (డీఈఏ) నిధికి బదిలీ చేశాయి. క్లెయిమ్ చేయని మొత్తం డిపాజిట్లలో ప్రభుత్వ రంగ బ్యాంకుల వాటా రూ.58,330.26 కోట్లు. ఇందులో ఎస్‌బీఐ రూ.19,329.92 కోట్లతో అగ్రస్థానంలో ఉండగా, పంజాబ్ నేషనల్ బ్యాంక్ రూ.6,910.67 కోట్లు, కెనరా బ్యాంక్ రూ.6,278.14 కోట్లతో తర్వాతి స్థానాల్లో నిలిచాయి. ప్రైవేట్ బ్యాంకుల్లో ఐసీఐసీఐ బ్యాంక్ రూ.2,063.45 కోట్లు, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ రూ.1,609.56 కోట్లు, యాక్సిస్ బ్యాంక్ రూ.1,360.16 కోట్లు అన్‌క్లయిమ్ డిపాజిట్లు ఉన్నాయి. ప్రస్తుత నిబంధనల ప్రకారం 10 ఏళ్ల పాటు ఇనాక్టివ్ గా ఉన్న సేవింగ్స్, కరెంట్ అకౌంట్లు, అదేవిధంగా మెచ్యూరిటీ తర్వాత 10 ఏళ్లపాటు క్లెయిమ్ చేయని టర్మ్ డిపాజిట్లను డీఈఏ ఫండ్ కు బదిలీ చేస్తారు. కాగా పాలసీ రెపో రేటును యథాతథంగా 5.5 శాతంగా ఉంచాలని ఆర్బీఐ నిర్ణయించింది. అంతర్జాతీయ టారిఫ్ అనిశ్చితిపై ఆందోళన వ్యక్తం చేస్తూ మానిటరీ పాలసీ కమిటీ (ఎంపీసీ) రేటును యథాతథంగా కొనసాగించాలని ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకుంది.




# ట్రంప్ వ్యాఖ్యలను లైట్ తీసుకున్న టిమ్ కుక్.. భారత్‌తోనే దోస్తాన్!

భారతదేశంలో ఐఫోన్లు తయారీ చేపట్టడంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అసహనం వ్యక్తం చేశారు. మే నెలలో దోహా పర్యటన సందర్భంగా తన మనసులో మాటను అతడు బయట పెట్టాడు. ఇండియాలో తయారీ చేయడం తనకు ఏ మాత్రం ఇష్టంలేదంటూ టిమ్ కుక్ సమక్షంలోనే తెలియజేశాడు. అలాగే, ట్రేడ్ డీల్ విషయంలో కోపంగా ఉన్న ట్రంప్.. భారత్‌పై 25 శాతం టారీఫ్స్ విధించారు. అయితే, అందులో స్మార్ట్‌ఫోన్లు, కంప్యూటర్లు, ఎలక్ట్రానిక్ పరికరాలకు మినహాయింపు ఇచ్చాడు. దీంతో ప్రస్తుతానికి ఐఫోన్లపై ఎలాంటి సుంకాల ఎఫెక్ట్ లేనట్లే. కానీ, ముమ్ముందూ పరిస్థితి ఎలా ఉంటుందో చెప్పలేమని విశ్లేషకులు వెల్లడించారు. అయితే, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యలను యాపిల్ సీఈఓ టిమ్ కుక్ ఏమాత్రం పట్టించుకోలేదు. యాపిల్ కంపెనీ రెండో త్రైమాసిక ఫలితాల సందర్భంగా కుక్ మాట్లాడుతూ.. గత త్రైమాసికంలో కొనసాగిన వైఖరే భవిష్యత్ లో కూడా కొనసాగుతుందని తెలియజేశారు. యూఎస్ లో విక్రయమయ్యే ఫోన్లు దాదాపుగా భారత్‌లో తయారు చేసినవే అన్నారు. న్యూయార్క్ లో ఉపయోగించే ఇతర యాపిల్ ప్రొడక్ట్స్ మ్యాక్‌బుక్స్, ఐప్యాడ్స్, యాపిల్ వాచ్‌లను వియత్నాంలో తయారు చేస్తున్నామని చెప్పుకొచ్చారు. అలాగే, ఇతర దేశాలకు చైనా నుంచి ఎగుమతి చేస్తున్నామని టిమ్ కుక్ పేర్కొన్నారు.ఇక, తయారీపరంగానే కాదు.. ఆదాయం పరంగానూ యాపిల్‌కు భారతదేశం కలిసొచ్చింది అని టిమ్ కుక్ తెలిపారు. ఐఫోన్ల విక్రయం ద్వారా భారత్‌లో రికార్డు రెవెన్యూ వృద్ధి నమోదు చేసిందన్నారు. భారత్, పశ్చిమాసియా, దక్షిణాసియా, బ్రెజిల్‌లో అద్భుతమైన ఫలితాలను నమోదు చేసినట్లు వెల్లడించారు. వరల్డ్ వైడ్ గా సగటున 10 శాతం వృద్ధి నమోదైందని తెలియజేశారు. అంతేకాదు భారత్‌లో రిటైల్ విక్రయాలను పెంచేందుకు మరిన్ని ఫిజికల్ స్టోర్లను త్వరలో తెరవబోతున్నట్లు అనలిస్ట్ కాల్‌లో యాపిల్ సీఈఓ టిమ్ కుక్ చెప్పుకొచ్చారు.



## ట్రంప్ సుంకాల ప్రభావం.. కార్లు కొనడానికి భయపడుతున్న జనం..!



పండుగ సీజన్ కు ముందు కార్ల మార్కెట్ మందకొడిగా కనిపిస్తోంది. జూలైలో కార్ల అమ్మకాలు తగ్గాయి. టాటా మోటార్స్, హ్యుందాయ్, టయోటా, హోండా వంటి పెద్ద కంపెనీల అమ్మకాలు తగ్గాయి. దేశంలోని అతిపెద్ద ఆటో కంపెనీ మారుతి సుజుకి ఇండియా అమ్మకాలు దాదాపు స్థిరంగా ఉన్నాయి. మహీంద్రా – మహీంద్రా, కియా అమ్మకాలు పెరిగాయి. కానీ డిమాండ్ లేకపోవడంతో మార్కెట్లో నిరాశ ఉందని నిపుణులు అంటున్నారు. కార్ల అమ్మకాల తగ్గుదలకు చాలా కారణాలు ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఉద్రిక్తతలు, అమెరికా విధించిన పన్నుల భయం, ఐటీ రంగంలో ఉద్యోగాల కోత వంటివి. ఈ కారణాలన్నింటి వల్ల ప్రజలు కారు కొనడానికి భయపడుతున్నారు. దేశంలోని అతిపెద్ద కార్ల కంపెనీ మారుతి ప్రస్తుతం డిమాండ్ బలహీనంగా ఉందని చెబుతోంది. కానీ పండుగ సీజన్ లో అమ్మకాలు పెరుగుతాయని కంపెనీ ఆశిస్తోంది. మొత్తం కార్ల పరిశ్రమ వృద్ధి లేదని మారుతి సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (మార్కెటింగ్ అండ్ సేల్స్) పార్థో బెనర్జీ అన్నారు. ప్రజలకు కారు కొనడం కష్టంగా మారుతోందని తెలిపారు. ముఖ్యంగా చిన్న కార్ల అమ్మకాలు తగ్గుతున్నాయని వివరించారు. పండుగల సమయంలో మెరుగుదల సంకేతాలు కనిపిస్తాయని ఆయన ఆశిస్తున్నారు. హ్యుందాయ్ దేశీయ అమ్మకాలు 10% తగ్గాయి. ఇటీవలి నెలల్లో డిమాండ్‌లో కొంత తగ్గుదల ఉందని కంపెనీ చెబుతోంది. హ్యుందాయ్ డైరెక్టర్, %జూూ% తరుణ్ గార్గ్ మాట్లాడుతూ.. “పండుగ సీజన్ ప్రారంభమైతే కార్లు అమ్ముడవుతాయని ఎదురు చూస్తున్నాం. అందుకు పూర్తి సిద్ధంగా ఉన్నాం. మేము కొత్త మోడళ్లను కూడా ప్రవేశపెట్టబోతున్నాం.” అని వివరించారు. ఇప్పటివరకు డిమాండ్ బలహీనంగా ఉందని, అయితే పండుగల సమయంలో అమ్మకాలు పెరిగే అవకాశం ఉందని అన్ని కంపెనీలు చెబుతున్నాయి. అందుకు గాను కంపెనీలు కొత్త మోడళ్లను విడుదల చేస్తున్నాయి. అమ్మకాలను పెంచడానికి వినియోగదారులకు డిస్కౌంట్లు, ఆఫర్లను ప్రకటిస్తున్నాయి. అయితే, ఇది కంపెనీల లాభాలను ప్రభావితం చేస్తోందని నిపుణులు చెబుతున్నారు. ఆర్థిక వ్యవస్థలో అనిశ్చితి కారణంగా చాలా కంపెనీలు ఉత్పత్తిని పెంచే ప్రణాళికలను నెమ్మదిస్తున్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారతదేశంపై 25% సుంకం విధించిన తర్వాత ఈ అనిశ్చితి మరింత పెరిగిందని చెబుతున్నారు.

ప్రజా విశ్వంభర

# సినిమా..

## సోలో బాక్సాఫీస్ సునామీ...




చిన్న సినిమాగా విడుదలై పెద్ద విజయం సాధించడం.. ఇప్పటికీ ఎన్నో సినిమాల విషయంలో అదే జరిగింది. ఇప్పుడు యానిమేషన్ మూవీ మహావతార్ నరసింహ మూవీకి అదే రిపీట్ అయింది. ఎలాంటి ప్రచారం లేకుండా విడుదల అయిన ఆ సినిమా.. సంచలనం సృష్టిస్తోంది. సంక్రాంతి పండుగ తరహా వాతావరణం థియేటర్స్ లో ఫుల్ గా కనిపిస్తోంది. బాక్సాఫీస్ వద్ద ఓ రేంజ్ లో సందడి చేస్తున్న మహావతార్ నరసింహ.. భారీ వసూళ్లను రాబడుతోంది. ఇప్పటికే ఎన్నో రికార్డులు క్రియేట్ చేసిన ఆ మూవీ.. రీసెంట్ గా రూ.100 కోట్ల క్లబ్ లో ఎంట్రీ ఇచ్చింది. ఇండియాలో పది రోజులకు గాను రూ.105 కోట్లు కలెక్ట్ చేసింది. అలా చేసిన ఫస్ట్ యానిమేషన్ మూవీగా కొత్త చరిత్రను క్రియేట్ చేసింది. మొదటి రోజు రూ.1.35 కోట్లు మాత్రమే రాబట్టిన ఆ సినిమా.. పదో రోజు ఏకంగా రూ.10 కోట్లకు పైగా కలెక్షన్లు సొంతం చేసుకోవడం విశేషం. మొత్తానికి ఓ రేంజ్ లో సందడి చేస్తున్న మహావతార్ నరసింహ.. సోలోగా థియేటర్స్ ను ఏలుతోంది. ఆ సినిమా తప్ప మిగతా సినిమాలన్నీ వసూళ్ళ పరంగా డీలా పడిపోయాయని చెప్పాలి. ఇప్పుడు పదకొండో రోజు రూ.8 కోట్లు రాబట్టింది మహావతార్ నరసింహ. అదే సమయంలో మిగతా సినిమాలన్నీ అందులో సగం కూడా రాబట్టలేకపోయాయి. అజయ్ దేవగన్ సన్ ఆఫ్ సర్దార్ 2 మూవీ నాలుగో రోజు దాదాపు రూ. 2.50 కోట్ల నికర వసూళ్లు మాత్రమే ఆర్జించింది. 10.20 శాతం తక్కువ ఆక్యుపెన్సీ రేటు ను సొంతం చేసుకుంది. నాలుగో రోజు దాదాపు రూ. 1.40 కోట్ల కలెక్షన్లు రాబట్టింది. హిందీ మార్కెట్ లో మొత్తం ఆక్యుపెన్సీ 12.75 శాతం మాత్రమే. మరోవైపు, టాలీవుడ్ స్టార్ హీరో విజయ్ దేవరకొండ నటించిన కింగ్ డమ్ మూవీ కూడా సోమవారం నాడు తక్కువ వసూళ్లే రాబట్టినట్లు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. మొత్తానికి మహావతార్ నరసింహ రిలీజ్ అయ్యాక వివిధ చిత్రాలు వచ్చినా బాక్సాఫీస్ వద్ద ఆ సినిమా అంత సందడి చేయలేకపోయాయి. ఇప్పుడు ఈ వారం మరికొన్ని సినిమాలు ప్రేక్షకుల ముందుకు వచ్చేందు కు రెడీ అవుతున్నాయి. కానీ మహావతార్ నరసింహ దూకుడు మాత్రం తగ్గేలా కనిపించడం లేదు. మరి ఓవరాల్ గా ఎంతటి వసూళ్లు సాధిస్తుందో వేచి చూడాలి.

## మహావతార్ నరసింహ..




## విశ్వంభరలో ఓ అందమైన చందమామ..



టాలీవుడ్‌లో మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా వస్తున్న విజువల్ వండర్ విశ్వంభర సినిమా పట్ల అభిమానుల్లో, సినీ వర్గాల్లో భారీ ఆసక్తి నెలకొంది. సోషియో ఫాంటసీ జోనర్‌లో రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్‌ని యంగ్ డైరెక్టర్ వశిష్ట తెరకెక్కిస్తుండగా, యూవీ క్రియేషన్స్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తోంది. మెగాస్టార్ సరసన త్రిష ప్రధాన కథానాయికగా కనిపించనుండగా, కన్నడ బ్యూటీ ఆశికా రంగనాథ్, కునాల్ కపూర్, ఇతరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. పాజిటివ్ ఎనర్జీ ఇచ్చిన నెగిటివ్ రోల్ ఇప్పుడు చిత్ర బృందం ఆశికా రంగనాథ్ పుట్టినరోజు సందర్భంగా స్పెషల్ పోస్టర్‌ను రిలీజ్ చేసింది. ఈ పోస్టర్‌లో ఆశికా రంగనాథ్ సంప్రదాయ దుస్తుల్లో, చందమామ లాంటి మెరుపుతో అందంగా కనిపించారు. నెక్లెస్ చేతికి గాజులు, నుదుటి బొట్టు.. మొత్తం లుక్ ఆకర్షణీయంగా, కలర్‌ఫుల్‌గా ఉండటంతో ఈ క్యారెక్టర్‌పై ఇంట్రెస్ట్ పెరిగింది. ఆమె గ్లామర్ యాంగిల్‌ని హైలైట్ చేస్తూ రూపొందించిన పోస్టర్‌కు సోషల్ మీడియాలో మంచి రెస్పాన్స్ వస్తోంది. మెగా ఫ్యాన్స్ తో పాటు సాధారణ ఆడియన్స్ కూడా ఆశికా కొత్త లుక్‌పై పాజిటివ్ కామెంట్లు చేస్తున్నారు. విశ్వంభర మూవీలో ఆశికా రంగనాథ్ కీలక పాత్రలో నటించబోతున్నారు. త్రిషతో పాటు చిరు సరసన మరో గ్లామరస్ ఫేస్‌గా ఆమె స్థానం సంపాదించుకుంది. కన్నడలో స్టార్ ఇమేజ్ ఉన్న ఆశికా, తెలుగులో విశ్వంభరతో మరింతగా క్రేజ్ సంపాదించుకునే అవకాశం ఉంది. తాజాగా విడుదలైన పోస్టర్ ఆధారంగా ఆమె పాత్ర సినిమాకు ఓ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని భావిస్తున్నారు. మెగాస్టార్ చిరంజీవి, త్రిష, ఆశికా రంగనాథ్ మధ్య సీన్స్ సినిమా హైలైట్ కానున్నాయని టాక్.

## 'ఉస్తాద్ భగత్ సింగ్' నుండి కొత్త అప్‌డేట్

ఏపీ డిప్యూటీ సీఎం, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తను కమిటైన సినిమాలని శరవేగంగా పూర్తి చేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే హరిహర వీరమల్లు షూటింగ్ పూర్తి చేసి ఇటీవల ఆ చిత్రం విడుదల కూడా చేశారు. ఇక పవన్ నటించిన మరో చిత్రం ఓజీ కూడా షూటింగ్ పూర్తి చేసుకొని రిలీజ్‌కి రెడీగా ఉంది. సెప్టెంబర్ 25న ఈ చిత్రం విడుదల కానున్నట్టు తెలుస్తుంది. ఇక పవన్ నటిస్తున్న లేటెస్ట్ చిత్రం ఉస్తాద్ భగత్ సింగ్. ఈ మూవీ కూడా సక్సెస్ ఫుల్‌గా షూటింగ్ పూర్తి చేసుకుంది. ఇన్నాళ్లు రాజకీయాల కారణంగా సినిమా షూటింగ్ లను పక్కన పెట్టిన ఆయన ఇప్పుడు వరుసగా కమిట్ అయిన సినిమాలను ఫినిష్ చేస్తున్నారు.కొద్ది రోజుల క్రితం హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్‌లో మొదలైన ఓ పాట షూటింగ్ తాజాగా ముగిసింది. ఈ షెడ్యూల్ పూర్తవడంతో సినిమాకు సంబంధించిన కీలక దశ పూర్తయినట్టైంది. ఈ సందర్భంగా దర్శకుడు హరీష్ శంకర్ పవన్ కళ్యాణ్‌తో దిగిన ఓ పవర్‌ఫుల్ ఫోటోను సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఇందులో పవన్ కళ్యాణ్ యాక్షన్ మోడ్‌లో కనిపిస్తుండగా, ఈ పిక్ ఎంతగానో ఆకట్టుకుంటుంది. పవన్ గెటప్‌కి ఫ్యాన్స్ ఫిదా అయ్యారు. ఈ లుక్‌కి సంబంధించిన క్రెడిట్ హరీష్ శంకర్‌కే ఇవ్వాల్సిందేనంటూ కామెంట్లు వస్తున్నాయి. అయితే మాటిస్తే నిలబెట్టుకోడం , మాట మీదే..నిలబడ్డం, మీరు పక్కనుంటే , కరెంటు పాకినట్టే అంటూ హరీష్ ఇచ్చిన క్యాప్షన్ మరోసారి పవన్‌పై తనకున్న అభిమానాన్ని తెలియజేసింది. పవన్ కళ్యాణ్ ఇచ్చిన సపోర్ట్ వలన ఈ షెడ్యూల్ త్వరగా పూర్తైందని హరీష్ శంకర్ అన్నారు. ఈ రోజుని జీవితంలో ఎప్పటికీ మరిచిపోలేనని తెలిపారు. పవన్ ఎనర్జీ సినిమాకి మరింత పవర్ ఇచ్చింది. మాకు సపోర్ట్ ఇచ్చినందుకు ధన్యవాదాలు అంటూ హరీష్ శంకర్ ట్వీట్ చేశారు. ఇటీవలే హీరోయిన్ రాశీఖన్నా సెట్లో జాయిన్ అయ్యారు. మరో హీరోయిన్ శ్రీలీల పాత్ర కూడా ఇందులో కథానాయికగా నటిస్తుంది. సంగీత దర్శకుడు దేవీ శ్రీ ప్రసాద్ చిత్రానికి



స్వరాలు సమకూరుస్తుండగా, త్వరలో మరో పాట విడుదల అయ్యే అవకాశం ఉంది. దీనితో హైప్ మరింత పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రం వచ్చే ఏడాది గ్రాండ్ రిలీజ్‌కి ప్లాన్ అవుతోంది. మరోవైపు ఇటీవల విడుదలైన ఓజీ సినిమా పాటకు వస్తున్న రెస్పాన్స్ కూడా పవన్ ఫ్యాన్స్ ఉత్సాహాన్ని రెట్టింపు చేస్తోంది. ఇది పవన్ కళ్యాణ్ అభిమానులకి ఫెస్టివల్ సీజన్ అనడంలో ఎలాంటి సందేహం లేదు. రాబోయే రోజుల్లో మరిన్ని అప్‌డేట్లు, సర్‌ప్రైజ్‌ల కోసం ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు...

## రజనీకాంత్ మంచి మనసు..

## పిల్లలకి బహుమతులు కొనడానికి 350 మందికి గిఫ్ట్ ప్యాక్స్



సూపర్ స్టార్ రజినీకాంత్ నటన, స్టైల్ గురించి ఎంత చెప్పినా తక్కువే. ఆయనలోని మంచితనాన్ని చూసి ఎవ్వరైనా మెచ్చుకోవల్సిందే. తాజాగా 'తలైవా' రజినీ గురించి అక్కినేని నాగార్జున ఒక హృద్యమైన విషయాన్ని వెల్లడించారు.లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'కూలీ' చిత్రంలో రజినీకాంత్‌తో పాటు నాగార్జున కూడా ఒక కీలక పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రం షూటింగ్ అనుభవాలను గుర్తుచేసుకుంటూ నాగార్జున రజినీ మంచితనాన్ని ప్రశంసించారు. థాయ్‌లాండ్‌లో 17 రోజులు రాత్రి వేళల్లో ఒక భారీ యాక్షన్ సీక్వెన్స్ చిత్రీకరించాం. దాదాపు 350 మందితో కూడిన బృందం ఎంతో శ్రమించింది. చివరి రోజు, రజినీ గారు అందరినీ పిలిచి ప్రతి ఒక్కరికి గిఫ్ట్ ప్యాకెట్లు ఇచ్చారు. ఇంటికి వెళ్లినప్పుడు పిల్లల కోసం ఏదైనా కొనండి అంటూ ప్రేమగా చెప్పారు. అలాంటి మనసున్నవారు చాలా అరుదుగా ఉంటారు, అని నాగార్జున భావోద్వేగంతో చెప్పారు.ఇంకా ఆయన పేర్కొన్న అంశం ఒకటి అందరినీ ఆకట్టుకుంటోంది. ఇన్నేళ్ల అనుభవం ఉన్నా, రజినీ గారు ప్రతి సీన్‌కి ముందు డైలాగ్స్‌ను పక్కకు వెళ్లి ప్రాక్టీస్ చేస్తుంటారు. ఆయనలో ఉన్న అంకితభావం నిజంగా అందరికి ప్రేరణగా ఉంటుంది," అని అన్నారు. గోల్డ్ స్మగ్లింగ్ నేపథ్యంలో తెరకెక్కుతున్న 'కూలీ'పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రం లోకేశ్ కనగరాజ్ సినిమాటిక్ యూనివర్స్‌లో భాగం కాకుండా ఒక స్టాండ్ అలోన్ సినిమా అని దర్శకుడు స్వయంగా స్పష్టం చేయడంతో ఆసక్తి మరింత పెరిగింది. రజినీకాంత్ కెరీర్‌లో ఇది 171వ సినిమా. ఓ తమిళ చిత్రానికి సంబంధించి అత్యధిక ఓవర్సీస్ రేటుకు అమ్ముడై, ఈ సినిమా ఇప్పటికే ఓ రికార్డు కూడా సృష్టించింది. ఈ చిత్రంలో రజినీ, నాగార్జునతో పాటు ఆమిర్ ఖాన్, ఉపేంద్ర, శ్రుతి హాసన్, సత్యరాజ్, సౌబిన్ షాహిర్ లాంటి స్టార్ క్యాస్ట్ ఉండటం విశేషం. ముఖ్యంగా రజినీ%-%సత్యరాజ్ లు సుమారు 38 ఏళ్ల తర్వాత ఒకే సినిమాలో నటిస్తున్నారు. వీరిద్దరూ చివరిసారిగా 1986లో వచ్చిన 'మిస్టర్ భరత్'లో కలిసి కనిపించారు.అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్న ఈ మాస్ యాక్షన్ ఎంటర్టైనర్ ఆగస్టు 14న గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ చిత్రానికి పోటీగా వార్ 2 విడుదల అవుతున్న విషయం విదితమే.

Edited, Published & Owned by KACHAM SATYANARAYANA. Printed at VARSHA PRUDHVI PUBLICATIONS & PRINTER GRAPHICS, #3-63, THANEDHARPALLE, GHANPUR STATION MANDAL, THANEDHARPALLE, WARANGAL, TELANGANA - 506143. Published at #204, 2nd Floor, Badam Complex, Opp. Metro Pillar No. 1560, Chaitanyapuri X Road, Hyderabad - 500060. Telangana.EDITOR: KACHAM SATYANARAYANA. Cell: 9441222429 | RNI No: TGTEL/25/A1676, Email: vishwambhara.daily@gmail.com